## మార్క్ మామతో జతకట్టిన మాస్టర్ మైండ్

ఏఐ యుగం మొదలైన తర్వాత మారుమోగిపోయిన పేరు చాట్ జీపీటీ. అది చేస్తున్న చిన్నపాటి పనులకే ఆశ్చర్యపోతుంటే.. భవిష్యత్తులో అది ఊహించని విధంగా పనిచేస్తుందని టెక్ నిపుణులు అంటున్నారు. అయితే సోషల్ మీడియాలో రారాజుగా ఉన్న మెటా అధినేత మార్క్ జూకర్‌బర్గ్ సైతం ఏఐదే భవిష్యత్తు అని అర్థం చేసుకున్నాడు. మెటా ఏఐని కూడా లాంచ్ చేశాడు. దాన్ని మరింత తీర్చిదిద్దేందుకు ఓ మాస్టర్ మైండ్‌ను తన కంపెనీలోకి తీసుకొచ్చాడు.


# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

వేల రూ.5/ - పేజీలు : 8 సోమవారం 28 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 84



విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# ఆర్టీసీలో అడియాసలు

- పింఛను లేదు.. బకాయిలు రావు
- ఉద్యోగ విరమణ చేసిన సిబ్బంది గగ్గోలు
- రావాల్సిన ఆర్థిక ప్రయోజనాల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- ధర్నాలు, ర్యాలీలు నిర్వహించాల్సిన దుస్థితి
- ఆర్థిక ఇబ్బందులతో దిక్కుతోచని పరిస్థితుల్లో 16 వేల కుటుంబాలు
- ఇక ప్రతి సోమవారం రోడ్డెక్కి నిరసనలు తెలపాలని నిర్ణయం



సూర్య హైదరాబాద్

'మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి కల్పించిన తర్వాత 200 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయి. వీటి రూపంలో మహిళలకు రూ.6,680 కోట్లు ఆదా కాగా ఆ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్టీసీకి రీయింబర్స్ చేసింది. తద్వారా సంస్థ లాభాల్లోకి వచ్చింది. ఇప్పుడు ఆర్టీసీ నష్టాలతో మునిగిపోయే నావ కాదు.. లాభాల్లోకి వచ్చిన సంస్థ'.. ఉచిత ప్రయాణ పథకం కింద 200 కోట్ల ఉచిత టికెట్ల మైలురాయిని చేరుకున్న తరుణంలో ఆరు రోజుల క్రితం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పిన మాటలివి. వారే స్వయంగా ఆర్టీసీ లాభాల్లో ఉందని ప్రకటించారు. అయినప్పటికీ.. సంస్థలో దశాబ్దాల పాటు పని చేసి ఉద్యోగ విరమణ పొందిన వేల మంది ఉద్యోగులు తమకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాల కోసం ఆర్టీసీ కార్యాలయాల వద్ద ధర్నాలు, ర్యాలీలు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొని ఉండటం, పెన్షన్ లేకపోవడం తో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు - మిగతా2లో



# 'సిందూర్'తో సత్తా చాటాం

- ఉగ్రవాదులకు సురక్షిత స్థానం ఎక్కడా లేదని నిరూపించాం
- ప్రధానమంత్రి మోదీ స్పష్టీకరణ
- రాజేంద్ర చోళ-1 జయంతి వేడుకలకు హాజరైన ప్రధాని

# గర్భస్థ శిశువుకు వాయుగండం




- దుష్ప్రభావం చూపుతున్న గాలి కాలుష్యం
- ఐఐటీ ఢిల్లీ, పలు సంస్థల అధ్యయనం
- గర్భిణులు జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు

వివరాలు 2లో..

## జీఎస్ఎల్వీ-ఎఫ్16 రిహార్సల్ విజయవంతం

- 30న నిసార్ ఉపగ్రహంతో రోదసీలోకి
- నేడు ఎంఆర్ఆర్ భేటీ.. రేపు కౌంట్‌డౌన్
- రాకెట్‌లోని అన్ని దశల పనితీరును పరిశీలించి తుది దశ తనిఖీలు
- నాసా-ఇస్రో ఉమ్మడి ప్రాజెక్టు కావడంతో అమెరికా శాస్త్రవేత్తలు కూడా షార్‌కు రానున్నారు



## అది బిహార్ తుది ఓటర్ల జాబితా కాదు

- కేంద్ర ఎన్నికల సంఘం
- 1 నుంచి అభ్యంతరాలు సమర్పించవచ్చు
- ముసాయిదా జాబితాను ఆగస్టు 1న, తుది జాబితాను సెప్టెంబరు 30న ప్రచురించనున్నట్లు వెల్లడి

## యంగ్ ఇండియాకు 25 ఎకరాలు ఉండాల్సిందే

వనమహోత్సవానికి ఉమ్మడి ఖమ్మంలో పైలెట్ ప్రాజెక్టు

కొత్తగూడెంలో జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి




సూర్య హైదరాబాద్

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి 25 ఎకరాలకు తగ్గకుండా స్థలాన్ని సేకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. 2,600 మంది పిల్లలు ఉండే క్యాంపస్‌లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుందని, 25 ఎకరాలకు పైగానే స్థలాన్ని తీసుకునేందుకు ప్రయత్నించాలన్నారు. కొత్తుగూడెంలో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పథుకాల అమలు, అభివృద్ధి పనులపై జరిగిన సమీక్షలో భట్టి మాటుట్లాడారు. హరితహారం పేరుతో విరివిగా మొక్కలు నాటామని గత ప్రభుత్వం చెప్పుకుందని, ఉమ్మడి జిల్లాలో ఏదైనా ఒక మేజర్ పంచాయతీని యూనిట్‌గా తీసుకొని గడిచిన పదేళ్లలో అక్కడ నాటిన మొక్కలు ఎన్ని? చేసిన ఖర్చు ఎంత? ఇప్పటివరకు బతికి ఉన్న మొక్కలు ఎన్ని అనే కచ్చితమైన వివరాలు - మిగతా2లో

# బీఆర్ఎస్‌తోనే బీసీలకు న్యాయం



- నిన్నైనా, రేపైనా న్యాయమైన కోటా ఇచ్చేది కేసీఆరే
- మాట తప్పిన కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలి
- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బంపర్ మెజార్టీతో
- గెలిపిస్తేనే రేవంత్ ప్రభుత్వం సెట్‌రైట్ అవుతది
- పరకాలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'గిఫ్ట్ ఏ స్మైల్'
- మహిళలకు కుట్టుమిషన్లు, కేసీఆర్ కిట్ల పంపిణీ

సూర్య హైదరాబాద్

బీసీలకు రాజకీయ పదవుల్లో న్యాయం చేసేది బీఆర్ఎస్సేనని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు స్పష్టంచేశారు. కేసీఆర్ గతంలో బహుజనులకు అధిక సీట్లు కేటాయించి న్యాయం చేశారని, రేపు కూడా వారికి న్యాయమైన వాటా ఇచ్చి న్యాయం చేసేది బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు. 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా ఆదివారం హనుమకొండ జిల్లా పరకాలలో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 మంది మహిళలకు కుట్టుమిషన్లు, వంద మందికి కేసీఆర్ కిట్లను కేటీఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు సెట్‌రైట్ అవుతారని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు సమ్మక్క-సారక్క, రాణీరుద్రమ వారసురాళ్లయిన వరంగల్ ఆడబిడ్డలు కర్రు కాల్చివాత పెట్టాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ కండువా కప్పుకొని మీ ఇంటికి వచ్చే - మిగతా2లో

## నేడు పార్లమెంటులో హోరాహోరీ!

- పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అంశాలపై చర్చ
- పలు ప్రశ్నలు సంధించేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాలు



# బీఆర్ఎస్‌తోనే బీసీలకు న్యాయం

- మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ క్యాడర్‌ను కేసీఆరే వచ్చిండని భావించి కడుపులో పెట్టుకొని ఆశీర్వదించాలని కోరారు. పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా గత ఎన్నికల్లోనే 55 ఎంపీటీసీల్లో 32 స్థానాలను అంటే 58% టికెట్లను రేవంత్‌రెడ్డి గాఢనిద్రలో ఉన్నప్పుడే బీసీలకు ఇచ్చామని తెలిపారు. 109 సర్పంచ్ స్థానాల్లో 49 స్థానాలను బీసీలకు ఇచ్చామని, ఆరు జెడ్పీటీసీలో 3, ఆరు ఎంపీపీలో 3 స్థానాలను బహుజనులకే ఇచ్చామని వివరించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంలోనే యూరియా కొరత**

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జనవరిలోనే ఎరువులు తెప్పించి బఫర్‌స్టాక్ పెట్టేవారని, అందుకే ఆయన సీఎంగా ఉన్నన్ని రోజులు యూరియా దుకాణాల ఎదుట లైన్‌లో చెప్పులు, ఆధార్‌కార్డులు కనిపించలేదని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే యూరియా కొరత రైతులను వేధిస్తున్నదని విమర్శించారు. సమయానికి యూరియా, ఎరువులు, విత్తనాలు ఇవ్వలేని ముఖ్యమంత్రికి పదవిలో ఉండే అర్హత లేదని దుయ్యబట్టారు. రేవంత్ ప్రభుత్వానికి ఎన్నికలు వస్తేనే రైతుబంధు గుర్తుకొస్తున్నదని, పార్లమెంటు ఎన్నికలప్పుడు రైతుబంధు వేసి, ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నందున మళ్లీ రైతుబంధు వేసిందని విమర్శించారు. కోటిమంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తానంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. తెలంగాణలోని ప్రతి ఆడబిడ్డకు రాష్ట్ర ప్రభుత్వం రూ.50 వేలు, యువతులకు స్కూటీ బాకీ ఉన్నదని వివరించారు. చారాణా కోడికి బారాణా మసాలా అన్నట్టు స్వయం సహాయక బృందాలకు రూ.3వేల కోట్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం.. కేవలం రూ.300 కోట్లు ఇచ్చి సంబురాలు చేసుకోమంటున్నదని ఎద్దేవా చేశారు. పరకాల నియోజకవర్గంలో ఇండ్లు నిర్మించుకున్న మూడు వేల మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు డబ్బులు ఇవ్వకుండా ప్రభుత్వం



సతాయిస్తున్నదని, లబ్ధిదారుల తరఫున మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి కోర్టుకుపోతే, న్యాయస్థానం చెప్పినా రేవంత్ ప్రభుత్వం స్పందించడం లేదని దుయ్యబట్టారు. గృహలక్ష్మి లబ్ధిదారులకు న్యాయం జరిగేదాకా పోరాడుతామని, అవసరమైతే అసెంబ్లీలో కొట్లాడుతామని చెప్పారు.

**జిల్లాకో లీగల్ సెల్**

ప్రతి జిల్లాకు ఒక లీగల్‌సెల్‌ను ఏర్పాటుచేస్తామని పార్టీ కార్యకర్తలకు కేటీఆర్ భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని అక్రమ కేసులు పెడుతుందని, భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. ప్రతి జిల్లాకు బీఆర్ఎస్ లీగల్‌సెల్ ఉంటుందని, అక్రమ కేసులపై న్యాయపరంగా కొట్లాడుతుందని తెలిపారు. ఇటీవల జరిగిన బీఆర్ఎస్ విద్యార్థి విభాగం తరహాలో పార్టీలోని అన్ని విభాగాలకు శిక్షణ తరగతులను నిర్వహిస్తామని వెల్లడించారు.

**సింగరేణిని ప్రైవేట్‌పరం చేసేందుకు కుట్రలు**

సింగరేణిని ప్రైవేట్‌పరం చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ కుట్రలు చేస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు. ఆ పార్టీలకు తెలంగాణ మీద ప్రేమలేదని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కొట్లాడేది బీఆర్ఎస్ దళమేనని స్పష్టంచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే మంత్రంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఇంట గెలిచి రచ్చ గెలువాలి అన్నట్టు ఎంత పెద్ద నాయకుడైనా తన మండలంలోని అన్ని సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను గెలిపించుకోవాలని సూచించారు.

# ఆర్టీసీలో అడియాసలు

-మొదటిపేజీ తరువాయి

ఎదుర్కొంటుండటం శోచనీయం.

**వేదన వర్ణనాతీతం**

రిటైర్ అయిన ఆర్టీసీ సిబ్బందికి ఇవ్వాల్సిన ఆర్థిక ప్రయోజనాలు చెల్లించకపోగా, కనీసం ఎప్పుడిస్తారో కూడా చెప్పకపోవటంతో రిటైర్ అయిన ఉద్యోగులు, సిబ్బంది ఆవేదన వర్ణనాతీతంగా ఉంది. పెన్షన్ లేని ఉద్యోగం కావటంతో.. ఆర్థిక పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నవారిని పక్కన పెడితే సెక్యూరిటీ, శ్రామిక్, డ్రైవర్,కండక్టర్ లాంటి తక్కువ జీతాలతో పనిచేసిన వారు పేదరికంలో మగ్గుతున్న తీరు, వారు పడుతున్న కష్టాలు కన్నీళ్లు తెప్పిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. ఒకరు, ఇద్దరు కాదు.. దాదాపు 16 వేల కుటుంబాలు నానా అవస్థలకు గురవుతున్నాయి. తమ బాధలు చెప్పుకోవటానికి వెళ్తే ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం, నిస్సహాయ పరిస్థితుల్లో ఇక నుంచి ప్రతి సోమవారం సంబంధిత డిపోల ముందు, ప్రతి నెలా రీజినల్ కార్యాలయాల ముందు ధర్నాలు చేయాలని రిటైర్డ్ ఉద్యోగులు నిర్ణయించుకున్నారు. పెండింగ్ బకాయిలకు సంబంధించి ఉన్నతాధికారులతో పాటు కనిపించినవారికల్లా తమ గోడు చెప్పుకునేలా కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు.

**ఎట్టకేలకు వేతన సవరణ జరిగినా..**

ప్రతి నాలుగేళ్లకోమారు ఆర్టీసీ ఉద్యోగుల వేతనాలను సవరించాలి. కానీ ఉద్యోగులు పోరాటాలు చేస్తే తప్ప అది అమలుకు నోచుకోవటం లేదు. అలా 2017లో జరగాల్సిన వేతన సవరణ 2024లో అమలులోకి వచ్చింది. అంతవరకు 16 ఇంటెరిమ్ రిలీఫ్ (మధ్యంతర ఉపశమనం)లతో నెట్టుకొచ్చి, గత ఏడాది ఏప్రిల్‌లో 21 శాతం ఫిట్‌మెంట్‌తో ప్రభుత్వం వేతన సవరణ చేసింది. అదే ఏడాది జూన్ నుంచి అమల్లోకి తెచ్చింది. పాత బకాయిలు పదవీ విరమణ సమయంలో ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ, అప్పటికే రిటైర్ అయిన వారి సంగతేంటో సంస్థ చెప్పలేదు. అదే వారి పాలిట శాపంగా మారింది. ఈ వేతన సవరణ కాలంలో సంస్థలో పనిచేసి ఆ తర్వాత రిటైర్ అయినవారందరికీ ప్రయోజనం లభించాల్సి ఉంది. మొత్తం 16 వేల మంది రిటైర్డ్ ఉద్యోగులకు ఆర్థిక లబ్ధి కలగాల్సి ఉంది.

**ఎన్ని బకాయిలో..**

2017 వేతన సవరణ, ఆ ఏడాది ఏప్రిల్ నుంచే అమలులోకి రావాల్సి ఉంటుంది. కానీ 2024 జూన్ నుంచి అమలులోకి వచ్చినందున.. ఆ ఏడాది మే వరకు రిటైర్ అయిన అందరికీ ఇప్పుడు ఆ బకాయిలు చెల్లించాలి. కండక్టర్, డ్రైవర్ లాంటి వారికి నెలకు సగటున రూ.5 వేల చొప్పున 2017 ఏప్రిల్ నుంచి చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తం ఒక్కొక్కరికి లక్షల్లో ఉంటుందని అంచనా. పనిచేసిన కాలంలో 300 వరకు పేరుకునే ఆర్జిత సెలవుల (దాదాపు 10 నెలలు) మొత్తాన్ని కూడా రిటైర్మెంట్ సమయంలో ఉద్యోగులకు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఇది కూడా బకాయి ఉంది. ఉదాహరణకు చూస్తే.. 2022 జూన్‌లో రిటైర్ అయిన డిపో మేనేజర్ స్థాయి అధికారికి ఆ బకాయి మొత్తం రూ.11 లక్షలుగా ఉంది. ఇక ఉద్యోగ స్థాయిని బట్టి కీ మొత్తం కొందరికి తక్కువగా, కొందరికి ఎక్కువగా ఉంటుంది. 2017 వేతన సవరణతో జీతాలు పెరిగినందున, ఆర్జిత సెలవు బకాయిలు కూడా పెరుగుతాయి. రూ.10 లక్షల బకాయి ఉన్నవారికి మరో రూ.4 లక్షల వరకు ఈ వేతన సవరణ వల్ల అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. 2019 జూలై నుంచి ఆర్టీసీలో డీఏల చెల్లింపు నిలిచిపోయింది. గతేడాది ఒకేసారి ఐదు పెండింగు డీఏలను చెల్లించారు. ఈ మధ్య కాలంలో రిటైర్ అయినవారికి ఆ లబ్ధి ఇవ్వలేదు. ఒక్కో పెండింగు డీఏ నికరంగా 2.5 శాతం నుంచి 3.2 శాతం మధ్య ఉంది. ఆ మొత్తం కూడా రిటైర్డ్ ఉద్యోగులకు భారీగా లభించాల్సి ఉంది. అలాగే అప్పటివరకు జరిగిన జాప్యానికి బకాయిలు లెక్కగట్టి ఇవ్వాల్సి ఉంది. అది కూడా పెండింగులోనే ఉంది. అలాగే గ్రాట్యుటీపై 2017 వేతన సవరణ ప్రభావాన్ని లెక్కగట్టి ఇవ్వాల్సి ఉంది. వేతన సవరణతో పెరిగే జీతం ప్రకారం పీఎఫ్ మొత్తం కూడా పెరుగుతుంది. ఆ పెరిగిన మొత్తాన్ని ఇవ్వలేదు. ఆర్టీసీ సహకార పరపతి సంఘంలో రిటైర్డ్ ఉద్యోగులు అధిక వడ్డీ ఆశతో దాచుకున్న మొత్తాలపై ప్రస్తుతం వడ్డీ చెల్లింపు నిలిచిపోయింది. చాలామందికి ఆ బకాయి కూడా పేరుకుపోయి ఉంది.

**లబ్ధి అందకుండానే కన్నుమూత!**

డ్రైవర్, శ్రామిక్, సెక్యూరిటీ.. లాంటి కష్టతరమైన ఉద్యోగాలు ఏళ్లపాటు చేయటంతో ఆరోగ్యాలు దెబ్బతిని చాలా మంది సగటు జీవిత కాలం కంటే ముందే చనిపోతున్నారు. ప్రతి నెలా ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు చాలామంది అలా తమకు రావాల్సిన బకాయిలు రాకముందే చనిపోతున్నారని సంఘాల సంఘాలు నేతలు చెబుతున్నారు

# సీఎం రమేష్‌ను తీసుకొస్తా.. చర్చకు కేటీఆర్ సిద్ధమా?

హైదరాబాద్

తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. కంచె గచ్చిబౌలి భూముల కేంద్రంగా మొదలైన రాజకీయ రచ్చ కోవర్టు రాజకీయాలు, డైవర్ట్ పాలిటిక్స్ అంటూ నెక్ట్స్ లెవల్‌కి వెళ్లాయి. కేటీఆర్ వర్సెస్ సీఎం రమేశ్ ఎపిసోడ్ మరో మలుపు తిరిగింది. ఇద్దరి మధ్యలోకి తాజాగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంట్రీ ఇచ్చారు. రావడం రావడంతోనే కేటీఆర్‌కు బండి సంజయ్ సవాల్ విసిరారు. సీఎం రమేష్‌ను కరీంనగర్‌కు తీసుకొస్తా.. చర్చకు కేటీఆర్ సిద్ధమా? అంటూ బండి ప్రశ్నించారు. పదేళ్లలో కేటీఆర్ అవినీతిపై సాక్షాలతో చర్చకు వస్తామని చెప్పారు. సీఎం రమేష్ వ్యాఖ్యలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధం లేదంటూనే సీఎం రమేష్ ఆర్థికసాయంతోనే కేటీఆర్ మొదటి సారి గెలిచారని ఆరోపించారు. అయితే అంతకు ముందు కేటీఆర్ అగ్గి రాజేయడంతో పొలిటికల్ బాంబులు ఓరేంజ్‌లో పేలాయి. కేటీఆర్ వర్సెస్ సీఎం రమేష్ ఫైట్‌లోకి అధికార కాంగ్రెస్ ఎంట్రీ ఇవ్వడం హాట్‌టాపిక్‌గా మారింది. కంచె గచ్చిబౌలి భూముల కోసం సీఎం రమేష్‌కి ఫ్యూచర్ సిటీలో రూ.16 వందల కోట్లకు పైగా రోడ్ల కాంట్రాక్ట్ ఇచ్చారంటూ కేటీఆర్ పేల్చిన ఒక్క బాంబ్‌కి సీఎం రమేష్ కౌంటర్ బాంబ్‌లు పేల్చారు. తనకు ఆ కాంట్రాక్ట్‌తో సంబంధం లేదంటూనే కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో నా ఇంటికి



వచ్చింది మరిచిపోయారా.? కవిత విచారణ ఆపేస్తే బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేస్తామన్నది నిజం కాదా? మాల్దీవులు, అమెరికా ఎలా వెళ్లారో, ఎందుకు వెళ్లారో చెప్పమంటారా? అంటూ కౌంటర్‌గా మాటల బాంబులు వదిలారు సీఎం రమేష్. సీఎం రమేష్‌కి ట్వీట్‌తో కౌంటర్ ఇచ్చారు కేటీఆర్. కంచ గచ్చిబౌలి భూములు, ఫ్యూచర్ సిటీ రోడ్డు కాంట్రాక్ట్‌పై రేవంత్‌తో పాటు సీఎం రమేష్ వస్తే తానూ చర్చకు సిద్ధమన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా విలీనం అంశాన్ని తెరపైకి తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అలాంటి బీఆర్ఎస్ ఏ పార్టీలోనూ విలీనం అయ్యే ప్రసక్తేలేదన్నారు. భారీ స్కామ్‌లు బయటపడ్డ ప్రతిసారీ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు డైవర్షన్ పాలిటిక్స్ చేయడం కామన్ అయిపోయిందని ఫైర్ అయ్యారు కేటీఆర్. అంతకుముందు తెలంగాణకు రేవంత్ రెడ్డే పెద్ద కోవర్ట్ అంటూ నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ కోవర్ట్ అంటూ కేటీఆర్ అన్న కామెంట్స్‌పై కౌంటర్ ఇచ్చారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. కేటీఆర్‌కు దమ్ముంటే ముందు సీఎం రమేష్ ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. సీఎం రమేష్ ఇంటికి కేటీఆర్ వెళ్లారా.. లేదా ? పదేళ్లు అధికారంలో ఆంధ్రావాళ్లతో తిరిగింది మీరా కదా ? అని ప్రశ్నలు సంధించారు. కేటీఆర్ ఇష్టవచ్చినట్లు మాట్లాడటం ఇప్పటికైనా మానుకోవాలని మండిపడ్డారు ఆది శ్రీనివాస్. ఇదిలా ఉండగానే కేంద్ర మత్రి బండి సంజయ్ వివాదంలోకి ఎంట్రీ ఇవ్వడం మరింత రచ్చగా మారింది. కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా సీఎం రమేశ్‌ను కరీంనగర్‌ను తానే తీసుకొస్తానని బండి సంజయ్ సవాల్ విసిరారు. దమ్ముంటే కేటీఆర్ చర్చకు సిద్ధమా అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు.

## గర్భస్థ శిశువుకు వాయుగండం

హైదరాబాద్:

శిశువు ఆరోగ్యంగా జన్మించాలని గర్భిణులు తమ ఆహార విధానాలను, అలవాట్లను మార్చుకుంటారు. అయితే వారు పీల్చే గాలి విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని లేని పక్షంలో పెరుగుతోన్న వాయు కాలుష్యం గర్భస్థ శిశువులపై దుష్ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఐఐటీ దిల్లీ, థాయ్‌లాండ్‌లోని 'ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ'తోపాటు వివిధ దేశాల సంస్థలు ఈ అంశంపై అధ్యయనం నిర్వహించాయి. వాయు నాణ్యతను కొలిచే 'పీఎం 2.5'(పర్టిక్యులేట్ మ్యాటర్) సూచిక ఆధారంగా పీల్చే గాలి గర్భస్థ శిశువులపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందనే కోణంలో నిపుణులు పరిశోధన కొనసాగించారు. గర్భిణులు వాయు కాలుష్యం కాటుకు గురైతే ఆ ప్రభావం నవజాత శిశువులపైనా పడుతోందని తేల్చారు. ఈ అధ్యయనంలో పేర్కొన్న అంశాలు..గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మన వైద్యులు ఎలాంటి సూచనలిస్తున్నారంటే...

**నెలలు నిండకుండా తక్కువ బరువుతో...**

వాయుకాలుష్యం ప్రభావంతో 13 శాతం శిశువులు నెలలు నిండకుండానే జన్మిస్తున్నట్లు అధ్యయనంలో తేలింది. తక్కువ బరువుతో పురుడు పోసుకుంటున్న వారు 17 శాతం ఉన్నారట. పిల్లలు బరువు తక్కువ ఉండేందుకు 1.4 శాతం, నెలలు నిండకుండానే పుట్టేందుకు 1.7 శాతం ఎక్కువ అవకాశం ఉన్నట్లు తేలింది. ఈ అధ్యయనం కోసం 2019–21 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే గణాంకాలు తీసుకున్నారు. గ్రామాలతో పోల్చితే నగరాల్లో గర్భిణులు వాయుకాలుష్యం బారిన పడే అవకాశం ఎక్కువని నిపుణులు తెలిపారు.

## యంగ్ ఇండియాకు 25 ఎకరాలు ఉండాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ పైలెట్ ప్రాజెక్టు ద్వారా వచ్చే ఫలితాలను అనుసరించి రాబోయే రోజుల్లో వనమహోత్సవం కార్యక్రమాన్ని లోపరహితంగా అమలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.

**మహిళా సంఘాలకు చేపపిల్లల బాధ్యత..**

మత్స్యకారులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే చేపపిల్లల పెంపకం బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించే యోచనలో ఉన్నట్టు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.గతంలో నిర్మించిన, మధ్యలో ఆగిపోయిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల వివరాలను గ్రామాల వారీగా సేకరించాలని, వీటిని ఆగస్టు 15లోగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ వానాకాలంలో వరద ముప్పు ఎదుర్కొనేందుకు ఉమ్మడి జిల్లాకు చెందిన అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## వెలుగు చూస్తున్న టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రాల అక్రమాలు..

**సికింద్రాబాద్:** టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రాల నిర్వాకం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రం అక్రమాలపై ఇప్పటికే పోలీసులు కొరడా ఝుళిపించగా.. తాజాగా ఇండియన్ స్పర్మ్ టెక్‌పై గోపాలపురం పోలీసులు దాడులు నిర్వహించారు. అక్రమంగా ఐవీఎఫ్ విధానాలను అనుసరిస్తున్నారని గుర్తించి ఏడుగురిని అరెస్టు చేయడం సంచలనం రేపుతోంది. కాగా, రెజిమెంటల్ బజార్‌లోని ఇండియన్ స్పర్మ్ టెక్ మేనేజర్ పంకజ్ సోనీని ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పోలీసులు చేర్చారు. ఇండియన్ స్పర్మ్ టెక్‌లో అద్దె గర్భాల కోసం అక్రమంగా వీర్యం, అండాలను సేకరిస్తున్నట్లు దాడుల్లో గుర్తించారు. గత కొంతకాలంగా ఈ కేంద్రానికి సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌కు సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అనధికారికంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఈ కేంద్రాన్ని నడుపుతున్నట్లు కనిపెట్టారు. ఈ మేరకు పంకజ్, సంపత్, శ్రీను, జితేందర్, శివ, మణికంఠ, బోరోను అరెస్టు చేశారు. వీరంతా వీర్యకణాలు, అండాలను గుజరాత్, మధ్యప్రదేశ్‌లోని పలు ఐవీఎఫ్ కేంద్రాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. యువతీయువకులకు డబ్బులు ఎరగా వేసి వీర్యం, అండాలను క్లినిక్ నిర్వాహకులు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. క్లినిక్ సిబ్బంది పోర్న్ వీడియోలు చూపించి మరీ స్పెర్మ్ కలెక్ట్ చేస్తున్నట్లు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ మేరకు క్లినిక్‌లో ఉన్న పలువురు యువకులను సైతం అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. మరోవైపు 16మంది వీర్య శాంపిల్స్‌ని ఆరోగ్య శాఖ అధికారులు సీజ్ చేశారు. సరోగసి కోసం ఈ స్పర్మ్‌ను వినియోగిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు సృష్టి ఫెర్టిలిటీ నిర్వాకం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ముగ్గురి నిందితులకు ఇవాళ(ఆదివారం) 14 రోజుల రిమాండ్ విధించింది మారేడుపల్లి కోర్టు. అనంతరం వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ కేసులో ఏ–1 నమ్రత ఉండగా.. భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తోంది.

## చంద్రబాబు పోరాడుతున్నారు.. మరి రేవంత్ ఏం చేస్తున్నారు.. కవిత ప్రశ్నల వర్షం



**వరంగల్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మిర్చి రైతుల కోసం ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పోరాడుతున్నారని.. కానీ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ఫ్లైట్‌మోడ్‌కు వెళ్లిపోయారని విమర్శించారు. ఇవాళ(ఆదివారం జులై 27) వరంగల్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. వరంగల్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని.. కానీ దానిని ఇప్పటికీ ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని ఆరోపించారు ఎమ్మెల్సీ కవిత. సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ రైతులను నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ చేస్తామంటే రుణాలు అధికంగా తెచ్చుకున్నారని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి కౌలు రైతులను మర్చిపోయారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధికోసమే కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ సార్లు ఢిల్లీకి వెళ్లివచ్చినా ఫలితం లేదని ఎద్దేవా చేశారు ఎమ్మెల్సీ కవిత.

**'మా పార్టీలో ఎడబాటు లేదు.. తడబాటు లేదు'**

సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ యాత్ర హాఫ్ సెంచరీ దాటిందని చమత్కరించారు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత. మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు రాణి రుద్రమదేవి పేరు పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. ఆగస్టు 6న వరంగల్ లో పెద్దఎత్తున జాగృతి వార్షికోత్సవాలు జరుగుతాయి. ఆ రోజే తెలంగాణ జాగృతి శాఖలను ప్రకటిస్తాం, బీఆర్ఎస్ పార్టీలో ఎడబాటు లేదు.. తడబాటు లేదు. జాగృతిని బలోపేతం చేయడమే మా లక్ష్యం. అన్ని చోట్ల తెలంగాణ జాగృతిని బలోపేతం చేసేందుకుఉ కార్యాచరణ రూపొందిస్తున్నాం' అని తెలిపారు. పసుపు రైతుల కోసం కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి ఒక్క ఉత్తరం కూడా ఎందుకు రాయలేదని ప్రశ్నించారు. ఈ విషయంపై కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీయాలని పిలుపునిచ్చారు. నకిలీ విత్తనాలు అమ్ముతుంటే స్థానిక మంత్రి ఏం చేస్తున్నారు..? అని నిలదీశారు. మామునూరు ఎయిర్ పోర్ట్‌కు రాణిరుద్రమ ఎయిర్ పోర్ట్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఏపీ ఎంపీ సీఎం రమేష్ మాజీ మంత్రి కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలపై తాను స్పందించనని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

# 'సిందూర్'తో సత్తా చాటాం

గంగైకొండ చోళపురం



భారతదేశ శక్తి సామర్థ్యాలు ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి తెలిసొచ్చాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదులకు, మన శత్రువులకు సురక్షిత స్థానం అంటూ ఎక్కడా లేదన్న నిజాన్ని నిరూపించామని చెప్పారు. మన సార్వభౌమత్వంపై దాడి జరిగితే ప్రతిస్పందన ఎంత భీకరంగా ఉంటుందో అందరికీ తెలిసిపోయిందని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ దేశ ప్రజలకు నూతన ఆత్మవిశ్వాసాన్ని కలిగించిందని స్పష్టంచేశారు. ఆదివారం తమిళనాడులోని గంగైకొండ చోళపురంలో చౌళరాజు రాజేంద్ర చోళ%–%1 జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. 'ఆది తిరువత్తిరై' పేరిట నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రసంగించారు. రాజరాజ చోళ, ఆయన కుమారుడు రాజేంద్ర చోళ%–%1 చక్రవర్తుల పేర్లు మన దేశ గుర్తింపునకు పర్యాయపదాలు అని కొనియాడారు. వారు మనందరికీ గర్వకారణమని చెప్పారు. తమిళనాడులో భారీ ఎత్తున వారి విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. మన చరిత్రకు అవి దర్పణాలు అవుతాయని నరేంద్ర మోదీ అన్నారు. సాధారణంగా ప్రజాస్వామ్యం గురించి ప్రస్తావనకు వచ్చినప్పుడు యూకేలోని మాగ్నాకార్టా గురించి మాట్లాడుతుంటారని, నిజానికి వెయ్యి సంవత్సరాల క్రితమే చోళుల పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థ అమల్లో ఉందని గుర్తుచేశారు.

**బృహదీశ్వర ఆలయంలో పూజలు**

గంగైకొండ చోళపురంలో చోళ రాజులు నిర్మించిన బృహదీశ్వర ఆలయాన్ని ప్రధాని మోదీ దర్శించుకున్నారు. అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మోదీ సంప్రదాయ వస్త్రాలు ధరించి, పవిత్ర జలంలో కూడిన కలశం చేతబూని ఆలయంలోకి ప్రవేశించారు. గర్భాలయంలో పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపారాధన చేశారు. అనంతరం భారత పురావస్తు సర్వే విభాగం నిర్వహించిన ప్రదర్శనను తిలకించారు. అంతకముందు గంగైకొండ చోళపురంలో ప్రధాని మోదీ రోడ్ షోలో పాల్గొన్నారు. రహదారికి ఇరువైపులా జనం బారులు తీరి ఆయనకు స్వాగతం పలికారు. 3 కిలోమీటర్ల మేర జరిగిన ఈ రోడ్ షోలో బీజేపీ, ఏఐఏడీఎంకే పార్టీల జెండాలు రెపరెపలాడాయి.

**ప్రధానితో పళని స్వామి భేటీ**

తమిళనాడు పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీతో శనివారం రాత్రి ఏఐఏడీఎంకే ప్రధా న కార్యదర్శి, తమిళనాడు మాజీ సీఎం పళని స్వామి సమావేశమయ్యారు. తిరుచిరాపల్లి ఎయిర్‌పోర్ట్‌లో ఈ భేటీ జరిగింది. తమిళనాడులో బీజేపీ, ఏఐఏడీఎంకే మధ్య పొత్తు కుదిరిన తర్వాత మోదీ, పళనిస్వామి కలుసుకోవడం ఇదే మొదటిసారి. రాబోయే అసెంబ్లీ ఎన్నికలపై వారు చర్చించుకున్నట్లు సమాచారం దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ప్రధాని మోదీ ఆదివారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. గొప్ప దార్శనికుడిగా, శాస్త్రవేత్తగా, గురువుగా, దేశభక్తుడిగా కలాం చిరస్మరణీయులు అని మోదీ కొనియాడారు. దేశాన్ని అభివృద్ధి చేసుకొనే దిశగా కలాం ఆలోచనలు, ఆశయాలు యువతకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని స్పష్టంచేశారు.

# వైతరణి ఉగ్రరూపం : వరద బెడద



**ఒడిశా, భువనేశ్వర్:** రాష్ట్రంలో వరదలతో నదులు పొంగిపొర్లుతున్నాయి. పలుచోట్ల ప్రమాద సంకేతం దాటి తీర ప్రాంతాల్లో కట్టలను బలహీనపరుస్తున్నాయి. నదీతీర ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బతుకుతున్నారు. ప్రాణహాని జరగకుండా సమగ్ర యంత్రాంగం చురుకుగా పని చేస్తోందని రాష్ట్ర జల వనరుల శాఖ పేర్కొంది. ప్రధానంగా సువర్ణ రేఖ, వైతరణి, జలకా నదుల్లో వరద ఉధృతి విపరీతంగా కొనసాగుతోంది. ఈ నదుల్లో నీటిమట్టం పలు తీర ప్రాంతాల్లో గరిష్ట పరిమితికి మించి ఉంది. వైతరణి నది ఆనందపూర్, అఖుపోదా, జలకా నది మథాని తీరం, సువర్ణ రేఖ నది జంసోలా ఘాట్, రాజ్‌ఘాట్ తీర ప్రాంతాల్లో గరిష్ట పరిమితిని మించి ప్రవహిస్తున్నాయి. ఈ నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాల అంచనా.

**ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధం**

రాష్ట్రంలో వరద ముంపు పరిస్థితి తలెత్తే ప్రమాదం పొంచి ఉంది. ఈ పరిస్థితి నివారణ కోసం ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధమైంది. నదుల్లో వరద పరిస్థితిని నియంత్రించడానికి ప్రభుత్వం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి కార్యాచరణ ఖరారు చేసింది. అల్ప పీడనం కారణంగా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీని ప్రభావంతో వివిధ నదుల నీటి మట్టం గణనీయంగా పెరుగుతోంది. నదుల్లో నీటిమట్టం పెరుగుతున్నందున వరద ముంపు పరిస్థితిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని జలవనరుల శాఖ చీఫ్ ఇంజినీర్ చంద్రశేఖర్ పాఢి శనివారం విలేకరులకు తెలియజేశారు. అవసరమైతే లోతట్టు వరద తాకిడి ప్రాంతాల్లో ప్రజలను ఖాళీ చేసి సురక్షిత ప్రదేశాలకు తరలిస్తామన్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బాలాసోర్ జిల్లాలో 4 మండలాలు మళ్లీ ప్రభావితం అవుతాయని భావిస్తున్నారు. వాటిలో బలియాపాల్, భొగొరాయ్, బొస్తా, జలేశ్వర్ ఉన్నాయి.

**నిరంతర నిఘా**

ఉప్పొంగుతున్న నదీతీర ప్రాంతాల్లో పరిస్థితులపై అనుబంధ యంత్రాంగం నిరంతర నిఘా పెడుతోంది. రాష్ట్ర వరద విభాగం రాత్రింబవళ్లు చురుకుగా పని చేస్తుందని చంద్రశేఖర్ పాఢి తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్లకు అప్రమత్తం చేశారు. జాజ్‌పూర్, భద్రక్ %–% బాలసోర్ జిల్లా కలెక్టర్లు నదీతీర ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, క్షేత్రస్థాయిలో అనుబంధ సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. సువర్ణరేఖ, బుఢా'లంగ్, మహానది, బ్రాహ్మణి, వైతరణి వ్యవస్థ నుంచి చీఫ్ ఇంజినీర్లు, బేసిన్ మేనేజర్లు జిల్లా యంత్రాంగంతో సమన్వయ కార్యాచరణను పర్యవేక్షిస్తున్నారు. భువనేశ్వర్ నుంచి ఇద్దరు ఇంజినీర్ ఇన్ చీఫ్‌లను ప్రభావిత ప్రాంతాలకు తరలించారు. ఈ ఉన్నతాధికారులు సువర్ణరేఖ బేసిన్, వైతరణి బేసిన్ పరిధిలో వారు క్షేత్రస్థాయిలో వరద నిర్వహణను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తారు. ఈ రెండు నదుల్లో నీటి మట్టాలు ప్రమాద స్థాయిని దాటిన తర్వాత ఈ అధికారులను తరలించారు.

**వైతరణి ఉగ్రరూపం**

భద్రక్ జిల్లా అఖుపొడా తీరంలో వైతరణి ఉగ్రరూపం దాల్చుతోంది. ఈ మేరకు కలెక్టర్ వరద హెచ్చరికను జారీ చేశారు. చాంద్‌బాలి, ధామ్‌నగర్‌లు తీవ్రంగా, భొండారి, పొఖొరి ప్రాంతాలు పాక్షికంగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. నదీతీర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మయూర్‌భంజ్ జిల్లాలో రాసగోవింద్‌పూర్, మోర్దా, షలియాపడా, చిత్రాడ్ మొదలైన ప్రాంతాల్లో ఎగువ పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా జలకా నది నీటిమట్టం పెరుగుతోంది. ఇటీవల ఈ ప్రాంతం వరదలకు గురై వందలాది హెక్టార్లలోని వరి పొలాలు నాశనమయ్యాయి. ఈ పరిస్థితి దిగజారకుంటే బొస్తా మండలంలో 8 పంచాయతీలు, సదర్ మండలంలో 2 పంచాయతీలు ప్రభావితం అవుతాయని భయపడుతున్నారు. వివిధ ప్రదేశాల్లో కరకట్టలు బలహీనంగా ఉండడంతో నదీతీర ప్రాంత ప్రజలు బిక్కు బిక్కుమంటున్నారు.

## మన్సాదేవీ ఆలయంలో తొక్కిసలాట..

# ఫేక్ వార్త ప్రచారమే కారణం!

**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌లో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. హరిద్వార్ మన్సాదేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదం కారణంగా ఆరుగురు భక్తులు మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వివరాల ప్రకారం.. హరిద్వార్‌లోని మన్సాదేవి ఆలయం వద్ద ఆదివారం ఉదయం అపశ్రుతి చోటు చేసుకుంది. శ్రావణమాసం, ఆదివారం కావడంతో ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. జులై 23వ తేదీన మాస శివరాత్రి జలాభిషేకం తర్వాత, లక్షలాది మంది కన్వర్ యాత్రికులు, సామాన్య ప్రజలు ఇప్పటికే హరిద్వార్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో భక్తులు భారీ సంఖ్యలో అక్కడి చేరుకోవడంతో.. ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. తొక్కిసలాట ఘటనపై డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ (డీఎం) మయూర్ దీక్షిత్ మాట్లాడుతూ "విద్యుత్ తీగ తెగిపోయిందనే పుకారును ఎవరో వ్యాప్తి చేశారని ఫోటోలు, వీడియోల ద్వారా తెలిసింది. గాయపడిన వారు, మృతులు విద్యుత్ షాక్‌కు గురైనట్టు ఎలాంటి ఆధారాలు లేవు. ఈ పుకారును ఎవరు వ్యాప్తి చేశారనే దానిపై దర్యాప్తు చేస్తాం.



మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించాం. సీసీటీవీ కెమెరాలు, ఇతర మార్గాలను పరిశీలిస్తాం. ఈ ఘటనలో ఆరుగురు మరణించారు" అని తెలిపారు. మరోవైపు.. తొక్కిసలాట ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ప్రగాఢ సానుభూతి తెలిపారు. "హరిద్వార్‌లోని మానసాదేవి ఆలయ మార్గంలో జరిగిన తొక్కిసలాట బాధాకరం. స్థానిక పోలీసులు, ఇతర సహాయక బృందాలు సంఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టాయి. స్థానిక యంత్రాంగంతో నిరంతరం సంప్రదిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నాను. భక్తుల భద్రత కోసం మాతృదేవతను ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఇక, శివాలిక్ కొండలపై 500 అడుగుల ఎత్తులో ఉన్న మానసాదేవి ఆలయం, హరిద్వార్‌లోని పంచ తీర్థాలలో ఒకటి. ఇది పాముల దేవత మా మానసా దేవి ఆలయం, పురాతన సిద్ధపీఠాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది.

## నేడు పార్లమెంటులో హోరాహోరీ!



న్యూఢిల్లీ

పహల్గాం ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్ అంశాలపై సోమవారం పార్లమెంటులో అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్యుద్ధం ప్రారంభం కానున్నది. ఈ అంశాలపై పలు ప్రశ్నలు లేవనెత్తేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్న నేపథ్యంలో మోదీ సర్కారు వారిని ఎలా ఎదుర్కొంటుందన్న విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. జూలై 21న ప్రారంభమైన పార్లమెంటు వర్షాకాల సమావేశాలను వరుసగా 5 రోజుల పాటు స్థంభింపచేసిన ప్రతిపక్షాలు.. ఈ అంశాలపై ప్రభుత్వం చర్చకు సమయం కేటాయించిన తర్వాతే శాంతించాయి. సోమవారం లోక్‌సభలో 16 గంటల పాటు చర్చ నిర్వహించాలని, అది ముగిసిన వెంటనే రాజ్యసభలోనూ 16 గంటల పాటు చర్చించాలని శుక్రవారం పార్లమెంటరీవ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష భేటీలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. సమావేశాల ప్రారంభానికి ముందు రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండి కూటమి నేతలు సమావేశమై చర్చను ఎలా ఎక్కుపెట్టాలో వ్యూహరచన చేయనున్నారు. ప్రధానంగా జాతీయ భద్రత, విదేశీ విధానం అంశాలపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధమవుతున్నాయని కాంగ్రెస్ నేత ఒకరు చెప్పారు. కాగా, సోమవారం నుంచి బుధవారం వరకు లోక్‌సభ సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలని కాంగ్రెస్ తన ఎంపీలకు విప్ జారీ చేసింది.

## అది బిహార్ తుది ఓటర్ల జాబితా కాదు

దిల్లీ

బిహార్ ఓటర్ల జాబితా మార్పులు చేర్పుల్లో ఏమైనా తప్పులు జరిగితే సవరించుకునేందుకు ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 1 వరకు సమయం ఉంటుందని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టంచేసింది. ఇప్పుడున్నదే తుది జాబితా అనే రీతిలో కొందరు పెద్దఎత్తున ఎందుకు అపోహలు సృష్టిస్తున్నారో అర్థం కావడంలేదని వ్యాఖ్యానించింది. ముసాయిదా జాబితాను ఆగస్టు 1న, తుది జాబితాను సెప్టెంబరు 30న ప్రచురించనున్నట్లు తెలిపింది. తగిన ప్రక్రియ పాటించకుండా.. ఏ ఒక్కరినీ జాబితా నుంచి తొలగించబోమంది. బిహార్ ఓటర్ల జాబితా 'ప్రత్యేక ముమ్మర సవరణ' (ఎస్ఐఆర్) తొలిదశ ముగిసిన నేపథ్యంలో ఆదివారం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఈ దశలో 7.24 కోట్ల మంది ఓటర్ల నుంచి (91.69%) వివరాలు నింపిన దరఖాస్తులు తమకు తిరిగి అందాయని తెలిపింది. 36 లక్షల మంది వివరాలు మాత్రం వారి పాత చిరునామాల్లో లభ్యం కాలేదని వెల్లడించింది. ఏడు లక్షల మంది ఒకటికంటే ఎక్కువచోట్ల ఓటర్లుగా నమోదయ్యారని తెలిపింది. అభ్యంతరాలుంటే తామిచ్చే నెలరోజుల గడువులో వాటిని సమర్పించాల్సిందిగా బూత్‌స్థాయి ఏజెంట్లకు చెప్పాలని పార్టీలకు సూచించింది. ముసాయిదా జాబితాను తుది జాబితాగా పరిగణించబోమని స్పష్టంచేసింది.

## జీఎస్ఎల్వీ-ఎఫ్16 రిహార్సల్ విజయవంతం

సూళ్లూరుపేట

ఇస్రో–నాసా సంయుక్తంగా చేపడుతున్న నిసార్ ఉపగ్రహ ప్రయోగానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5:40 గంటలకు జీఎసఎల్వీ–ఎఫ్16 రాకెట్ ద్వారా ఇస్రో ఈ ప్రయోగాన్ని చేపట్టనుంది. ఈ సన్నాహకాల్లో భాగంగా ఆదివారం రాకెట్ రిహార్సల్‌ను శాస్త్రవేత్తలు విజయవంతంగా నిర్వహించారు. రాకెట్‌ను మొబైల్ సర్వీస్ టవర్ నుంచి ముందుకు తీసుకొచ్చి మళ్లీ వెన క్కి తీసుకెళ్లే ప్రయోగ ప్రక్రియను శాస్త్రవేత్తలు నిర్వహించారు. రాకెట్‌లోని అన్ని దశల పనితీరును పరిశీలించి తుది దశ తనిఖీలు చేశారు. ప్రయోగానికి సంబంధించి రాకెట్ సంసిద్ధత (ఎంఆర్ఆర్) సమావేశం సోమవారం షార్‌లో జరగనుంది. ఎంఆర్ఆర్ అనంతరం షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ అధ్యక్షతన లాంచింగ్ ఆథరైజేషన్ బోర్డు (లాబ్) సమావేశమవుతుంది. ఆ తర్వాత కౌంట్‌డౌన్ సమయాన్ని శాస్త్రవేత్తలు అధికారికంగా ప్రకటిస్తారు. కౌంట్‌డౌన్ 24 గంటలు లేదా 25:30 గంటలకు ముందు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇది నాసా–ఇస్రో ఉమ్మడి ప్రాజెక్టు కావడంతో అమెరికా శాస్త్రవేత్తలు కూడా షార్‌కు రానున్నారు.

## మాకు అంతా ఇక మంచే...

## మాతోశ్రీకి రాజ్ రాకపై ఉద్ధవ్



**ముంబై:** మాతోశ్రీ నివాసానికి తన సోదరుడు రాజ్ ఠాక్రే వచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడం చాలా ఆనందంగా ఉందని శివసేన సుప్రీం ఉద్ధవ్ ఠాక్రే చెప్పారు. తమ సోదరులిద్దరికీ భవిష్యత్తు బాగుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉద్ధవ్ 65వ పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసమైన మాతోశ్రీకి రాజ్ ఠాక్రే ఆదివారంనాడు వచ్చారు. ఆరేళ్ల తర్వాత మాతోశ్రీకి రాజ్ ఠాక్రే రావడం ఇదే మొదటిసారి. సోదరుల ఇద్దరూ ఎంతో ఆత్మీయంగా పలకరించుకుంటూ పండుగ వాతావరణాన్ని తలపించారు. అనంతరం మీడియాతో ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడుతూ, చాలాకాలం తర్వాత తాము కలుకున్నామని, ఇద్దరూ ఎక్కడైతే పెరిగి పెద్దవాళ్లమయ్యామో అక్కడ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఇక మంచి భవిష్యత్తు ఉంటుందని తాము అశిస్తున్నట్టు పేర్కొన్నారు. ఉద్ధవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం సోదరులిద్దరూ దివంగత బాల్‌ఠాక్రే చిత్తరువు బ్యాక్‌గ్రౌండ్‌లో ఫోటోలు దిగారు. ఆ ఫోటను రాజ్ ఆ తర్వాత సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'నా పెద్ద సోదరుడు, శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెప్పేందుకు బాల్ ఠాక్రే నివాసమైన మాతోశ్రీకి వెళ్లాను' అని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

**దగ్గరవుతున్న రాజ్, ఉద్ధవ్**

అవిభక్త శివసేనను 2006లో రాజ్‌థాకరే విడిచిపెట్టారు. ఆ తర్వాత ఎంఎన్ఎస్ పార్టీని స్థాపించారు. అయితే, ఇటీవల కాలంలో తమ మధ్య దూరాన్ని తగ్గించుకునే ప్రయత్నాలు సోదరులిరువురూ చేస్తున్నారు. రాష్ట్ర స్కూళ్లలో మూడో భాషగా హిందీని ప్రవేశపెట్టే నిర్ణయాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వెనక్కి తీసుకుంది. ఇందుకోసం మొదట్నించీ గట్టి పట్టుతో ఉన్న ఠాక్రే సోదరులు ఈ సందర్భంగా నిర్వహించిన విక్టరీ ర్యాలీలో పాల్గొన్నారు. 'కలిసి ఉండేందుకే ఇద్దరూ కలిసాం' అని ఉద్ధవ్ ప్రకటించడం సోదరులిద్దరూ తిరిగి కలవనున్నారనే బలమైన సంకేతాలను ఇచ్చింది.

# ప్రజా ఆస్తులకు కోర్టులే రక్ష!

రేవంత్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'హైడ్రా' జూలై 19 నాటికి ఏడాది కాలం పూర్తి చేసుకున్నది. తొలి వార్షికోత్సవం సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. తాము సాధించిన ఘనతలను వివరించారు. ఈ వివరాల్లోకి పోయేముందు హైడ్రా ఆరంభశూరత్వం గురించి చెప్పుకోవాలి. హైడ్రా పుట్టుక వెనుక ప్రభుత్వ రాజకీయ కుతంత్రం ఉన్నది. విపక్ష పార్టీకి చెందిన ఒకరి వ్యవసాయ క్షేత్రాన్ని ధ్వంసం చేయాలనే లక్ష్యంతో ఇది ఆవిర్భవించింది. వస్తూనే ఆ ఫామ్‌హౌజ్‌పై పడితే అభాసుపాలవుతామని తొలి అడుగుగా ఓ నటుడి ఫంక్షన్ హాల్‌ను నేలమట్టం చేసింది. దాంతో నగరంలోని కబ్జా భూములన్నీ ప్రభుత్వ స్వాధీనంలోకి వస్తాయని ప్రజలు ఆశించారు. మొదట్లో హైడ్రా తమ దాడుల నుంచి ఎవరికీ న్యాయసహాయం దొరికే అవకాశం లేకుండా కోర్టుకు వారాంతపు సెలవులైన శని, ఆదివారాల్లో కూల్చివేతలు చేపట్టేది. తెల్లవారకముందే బుల్డోజర్లను దింపేది. ఎంత పెద్దవారినైనా వదిలేది లేదంటూ ఎన్నో భవనాలకు మార్కింగ్ చేసి, ఆ ఇంటి గోడలకు నోటీసులు అతికించింది. కానీ, చివరకు పైసా పైసా కూడబెట్టుకొని అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు కొనుక్కున్నవారిపై తమ ప్రతాపం చూపింది. చెరువు, నాలా పక్కన ఇండ్లు కట్టుకొని ఎన్నో ఏండ్లుగా బతుకుతున్నవారిని రోడ్డున పడేసింది. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడం, కోర్టు వరుస మొట్టికాయలు వేయడంతో రోజుకో కొత్త నియమావళిని ప్రకటించింది. చివరికి 2024 సెప్టెంబర్‌లో ఒక కీలక ప్రకటన విడుదలైంది. హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతులతో నిర్మించిన ఇండ్లను తాకేది లేదని ప్రకటించింది. అంటే ఆపరేషన్ చేశాక డాక్టర్ కోర్సు చదివినట్టుగా ఈ కొత్త నియమాలు వచ్చాయి. ఆఖరికి అనుమతులు లేకున్నా నివాసముంటున్న ఇండ్లను కూల్చివేయబోమని సెలవిచ్చారు. ఈ ఏడాది కాలంలో తాము హైదరాబాద్ రింగ్ రోడ్ లోపల ఉన్న ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కుల స్థలాల కబ్జాలు, రహదారుల ఆక్రమణలను తొలగించామని, తద్వారా 500 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడినట్టు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ సందర్భంగా ప్రకటించారు. అయితే, 'సల్కం చెరువులో ఉన్న ఫాతిమా కాలేజీని నేలమట్టం చేయవద్దని వందల సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.



సామాజిక కోణంలో పాత విద్యాసంస్థలను వదిలేయాలని నిర్ణయించాం' అని సెలవివ్వడం చర్చనీయాంశమైంది. హైడ్రా విధానం చూస్తుంటే కూల్చాలనుకుంటే ఒక కారణం, కూల్చకూడదనుకుంటే మరో సామరస్య సమాధానం చెబుతున్నట్టుగా ఉంది. ఒక నికార్సైన పద్ధతి ఏదీ లేదు. మల్లంపేట చెరువు దగ్గర కట్టిన విల్లాల్లో నిర్మాణంలో, ఖాళీగా ఉన్నవాటిని కూల్చి, నివాసం ఉంటున్నవాటిని వదిలేశారు. ఒక ప్రాజెక్టులోని నిర్మాణాలకు ఒకే సూత్రం వర్తించాలి కదా! చెరువు భూముల్లో కట్టుకున్న స్కూళ్లు, అప్పటికే నివాసముంటున్న ఇండ్లు, హైడ్రా ఏర్పాటు కన్నా ముందు కట్టిన నిర్మాణాలను కూల్చివేయడం జరగదని హైడ్రా పుట్టిననాడే ఎందుకు చెప్పలేదు? దానికి మూడు నెలల సమయం ఎందుకు పట్టింది? ఈ మధ్య కాలంలో అన్యాయంగా హైడ్రా కూల్చివేతల వల్ల నష్టపోయినవారికి దారేది? అనుమతులున్నాయని పత్రాలు చూపించినా, బుల్డోజర్లకు అడ్డంగా పండుకున్నా పోలీసులతో నెట్టేయబడ్డవారికి కొత్త నిబంధనలు వర్తించవా? అనుమతులు ఇచ్చిన అధికారులు హాయిగా ఉద్యోగాలు చేసుకుంటున్నారు. కరెంటు, రెవెన్యూ, ఇరిగేషన్, వాటర్ సప్లయి ఉద్యోగులు హైడ్రా పరిధిలోకి రారు. హైడ్రా ఫిర్యాదు చేసినా శాఖాపరమైన విచారణ ముందుకు సాగదు. ఈ కొత్త నియమావళి ఊరకే రాలేదు. సామాన్యుల నుంచి వ్యతిరేకత, వరుసగా హైకోర్టు నిలదీతలను తట్టుకోలేక ప్రభుత్వం దిగివచ్చింది. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి కిష్టారెడ్డిపేటలోని నిర్మాణాలను ఎందుకు కూల్చివేశారని న్యాయమూర్తి ప్రశ్నిస్తే.. అమీన్‌పూర్ తహసీల్దార్ చెప్పారని ప్రభుత్వ కౌన్సిల్ సమాధానమిచ్చారు. 'ఆయన చార్మినార్ కూల్చివేయమంటే వింటారా?' అని న్యాయమూర్తి ప్రశ్నించారు. కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తే హైడ్రా రద్దుకు కూడా వెనుకాడబోమని కోర్టు ఓ దశలో హెచ్చరించింది. ఈ ప్రభుత్వంలో ప్రజల ఆస్తులను ఇలా కోర్టులు కాపాడే దుస్థితి వచ్చింది.

# దర్యాప్తు ప్రశ్నార్థకం కారాదు!

అంతా ఎప్పటిలాగే గడిచిపోతున్నదనుకునే వేళ హఠాత్తుగా సంభవించిన పేలుడు జనాన్ని భయకంపితుల్ని చేస్తుంది. తేరుకున్న వెంటనే అది మిగిల్చిన ప్రాణనష్టాన్నీ, విధ్వంసాన్నీ కళ్లారా చూశాక ఆ భయాందోళనలు ఎన్నో రెట్లు పెరుగుతాయి. తీవ్ర గాయాలై కాళ్లూ చేతులూ తెగిపడినవారి ఆర్తనాదాలు మిన్నంటుతాయి. సమాజంలో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతాయి. నేరగాళ్లను పట్టి బంధించాలన్న డిమాండు ఊపందుకుంటుంది. తీరా దీర్ఘకాలం గడిచాక నిందితులు నిర్దోషులనీ, దర్యాప్తు లోపభూయిష్టమనీ తేలితే ప్రజానీకంలో నిరాశా నిస్పృహలు ఆవరించవా? బాధిత కుటుంబాలు మరోసారి రోదించవా? 189 మంది మరణానికీ, 816 మంది క్షతగాత్రులు కావటానికీ కారణమైన 2006 నాటి పేలుళ్ల ఘటనల్లో బొంబాయి హైకోర్టు దాదాపు 20 యేళ్లు కావస్తుండగా వెలువరించిన తీర్పు అందరినీ దిగ్భ్రాంతి పరిచింది. పోలీసులు ఈ కేసులో వెనువెంటనే 13 మందిని అరెస్టు చేశారు. వారంతా ప్రధాన నిందితులని, మరో 15 మంది పరారీలో వున్నారని తేల్చారు. నిషేధిత ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా (సిమి)కి చెందిన ఈ నిందితులకు పాకిస్తాన్ ఉగ్ర సంస్థ లష్కరే తొయిబాతో సంబంధ బాంధవ్యాలున్నాయని ఆరోపించారు. పేలుళ్ల ఘటనలు జరిగిన కొద్ది రోజుల్లోనే నిందితులను అరెస్టు చేయటంతో జనం ఊపిరి పీల్చుకున్నారు. ప్రత్యేక కోర్టు 2015 సెప్టెంబర్‌లో ఒకరు మినహా మిగిలిన 12 మందినీ దోషులుగా నిర్ధారించింది. వారిలో అయిదుగురికి ఉరిశిక్ష, మిగిలినవారికి వేర్వేరు రకాల శిక్షలు పడ్డాయి. 2021లో ఒకరు కోవిడ్ వ్యాధితో మరణించారు. జనం కిక్కిరిసి ప్రయాణించే సాయంత్రం సమయాన్ని పేలుళ్లకు ఎంచుకుని ఏడు లోకల్ రైళ్లలో బాంబులుంచి ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. తమ ముందు విచారణకొచ్చిన కేసుల్లో న్యాయస్థానాలు సాక్ష్యాధారాలను నిశితంగా పరిశీలిస్తాయి. నిందితులుగా చూపించిన వారికి ఆ ఘటనలతో వున్న సంబంధం ఏమిటో, ఏ ప్రాతిపదికన వారే కారకులని పోలీసులు నిర్ధారణకొచ్చారో తరచి చూస్తాయి. ఎంతమంది దోషులైనా తప్పించుకోవచ్చుగానీ, ఒక్క నిరపరాధికి కూడా శిక్షపడరాదన్న సూత్రమే దానికి మూలం. ఉగ్రవాదం మన దేశానికి కొత్తగాదు. దశాబ్దాలుగా అడపాదడపా ఏదో ఒక మూల అది తలెత్తుతూనే వుంది. వివిధ సంఘటనల్లో పదులకొద్దీ మంది మరణిస్తున్నారు. ఉగ్రవాదాన్ని కట్టడి చేయడానికన్నట్టు కొత్త చట్టాలు వస్తున్నాయి. ఉన్న చట్టాలు మరింత కఠినతరమవుతున్నాయి. కానీ చాలా సందర్భాల్లో జరుగుతున్నదేమిటో 2006 నాటి ముంబై పేలుళ్ల ఉదంతమే తార్కాణం. 671 పేజీల తీర్పులో




ముంబై హైకోర్టు ధర్మాసనం ప్రస్తావించిన లోటుపాట్లు గమనిస్తే ఇంత నాసిరకంగా దర్యాప్తు జరిగిందా అనిపిస్తుంది. నిందితుల ప్రమేయాన్ని సందేహాతీతంగా నిరూపించాలన్న కర్తవ్యం కన్నా, ఏదో అయిందనిపిద్దామన్న ధోరణే ఉగ్రవాద వ్యతిరేక దళం(ఏటీఎస్) దర్యాప్తులో కనబడిందని న్యాయమూర్తులు వ్యాఖ్యానించాల్సి వచ్చిందంటే పరిస్థితిని అంచనా వేసుకోవచ్చు. పేలుళ్ల ఉదంతాలప్పుడు పౌరుల్లో ఆగ్రహావేశాలు కలుగుతాయి. ప్రభుత్వాలు సక్రమంగా పనిచేయటం లేదన్న ఆవేదన వ్యక్తమవుతుంది. రాజకీయ పక్షాల, ఇతర సంస్థల ఆరోపణలు సరేసరి. అందువల్ల దర్యాప్తు చేసేవారిపై ఒత్తిళ్లు పెరుగుతాయన్నది కూడా వాస్తవం. కానీ ఇవేవీ వారిని ప్రభావితం చేయకూడదు. ఘటనాస్థలిలో దొరికిన చిన్న చిన్న ఆధారాలతో అల్లుకుపోతూ ఒక పెద్ద కుట్రను ఛేదించినప్పుడే, నిజమైన నిందితులను పట్టుకున్నప్పుడే సమాజం సురక్షితంగా వుంటుంది. ధర్మాసనం వ్యాఖ్యానించినట్టు నిందితులను పట్టుకున్నామని, అంతా పరిష్కరించామన్న తప్పుడు అభిప్రాయాన్ని ప్రజల్లో కలిగించటం వల్ల సమాజానికి ఒరిగేదేమీ వుండదు. తప్పించుకున్న అసలు నిందితులు మరో దురంతానికి పథక రచన చేస్తారు. నిందితులుగా ముద్రపడినవారి కుటుంబాలు దిక్కుతోచక అల్లాడతాయి. జనానికి కావాల్సింది ఆ దారుణానికి పాల్పడ్డ నేరగాళ్లను పట్టుకోవటం తప్ప ఆ పేరిట ఎవరో కొందరిని నిందితులుగా చూపటం కాదు. దేశం మొత్తాన్ని పట్టికుదిపిన కేసులో సాదాసీదా దర్యాప్తు సరికాదని పోలీసు ఉన్నతాధికారులకు అనిపించకపోవటం ఆశ్చర్యం. ఎన్నో కేసుల దర్యాప్తులో పాలుపంచుకొని, ఎంతో అనుభవాన్ని గడించిన వారంతా తమ స్థాయిలోనే ఈ లోటుపాట్లను పట్టుకోవటం అసాధ్యం కాదు. కనీసం న్యాయస్థానం ముందుకెళ్తే ఎలాంటి సందేహాలు ఎదురవుతాయోనన్న బెరుకు ఎవరిలోనూ లేకపోవటం విస్మయం కలిగిస్తుంది. సాంకేతిక కారణాలతోనే ఈ కేసు కొట్టేశారని, సుప్రీంకోర్టుకు వెళ్లి దోషులకు శిక్షపడేలా చేస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. సాంకేతిక కారణాల సంగతలా వుంచి నిందితుల ఒప్పుకోలు పత్రాలన్నీ దాదాపు ఒకే మాదిరి వుండటం, పొంతన లేని సాక్ష్యాలు నిందితుల అపరాధత్వంపై సందేహాలు కలిగించాయి. తాము నిర్దోషులమని నిరూపించుకునే బాధ్యత నిందితులపైనే వుండేలా చట్టాలు పదునెక్కాయి. కానీ పోలీసులు సక్రమంగా వ్యవహరించి నేరాంగీకారంతో సరిపోలే విధంగా తిరుగులేని సాక్ష్యాధారాలు చూపలేకపోతే ఆ నిబంధన కొరగానిదవుతుంది. దర్యాప్తు ప్రక్రియకు అవరోధంగా మారుతుంది. కనీసం పేలుళ్లలో వాడిన బాంబులేమిటో ఏటీఎస్ నికరంగా చెప్పలేకపోయింది. రేపు సర్వోన్నత న్యాయస్థానం ఏం నిర్ధారిస్తుందో చెప్పలేం. ఇప్పటికైతే బాధిత కుటుంబాలకు ఖేదం మిగిలింది. ఈ తీర్పు దర్యాప్తు సంస్థల తీరుతెన్నులను మరింత పదునెక్కించగలగాలి. నిజమైన నేరగాళ్లను బోనెక్కించాలి.

# కృత్రిమ రచన

ఆత్మ అనేది కేవలం స్వర్గలోక సంబంధి కాదు. దానికి భౌతిక ఉనికి లేనంతమాత్రాన అది భావవాదులకు మాత్రమే చెందినది కాదు. అదేంటో చూపలేకపోయినా, అది లేకపోవడమంటే ఏమిటో మనకు తెలుసు. ఈ మెటీరియలిస్టు ప్రపంచంలో ఆత్మగల్ల మనుషులను వెతికే ప్రయత్నం కాదిది. కృత్రిమ మేధ (ఏఐ) సందర్భంలో ఆత్మ ప్రాధాన్యతను అర్థం చేయించాలన్న ఆరాటం. మానవీయ సహజ మేధనూ, యాంత్రిక కృత్రిమ మేధనూ విడదీస్తున్నది ముఖ్యంగా ఆ ఒక్కటే! 'ఈ కంప్యూటర్ కాలంలో' అని చెప్పడం నుంచి, 'ఈ కృత్రిమ మేధ కాలంలో' అనడం వరకు పయనించాం. మానవ నాగరికత ఒక క్రమ పరిణామమే అయినా, అది ఒక్కోసారి పెద్ద అంగ వేస్తుంది. నిప్పును పుట్టించడం, విద్యుత్‌ను కనుగొనడం, ఇంటర్నెట్ లాంటి మరో విప్లవాత్మకమైన మార్పు కృత్రిమ మేధ అని పండితులు అంటున్నారు. మనిషి తాను ఎదిగే క్రమంలో ఎన్నో ఉపకరణాలనూ, సాంకేతిక పరిజ్ఞానాలనూ రూపొందించుకున్నాడు. ఆ ఉపకరణాలు, పరిజ్ఞానాల ఊతంగా మరింత ఎదిగాడు. కానీ ఏఐ కేవలం మనిషి చేతిలో మరో పనిముట్టు కాదు, మరో అద నపు పరిజ్ఞానం అంతకన్నా కాదు. అంతకు మించి! పర్యావరణ పరిష్కారాలు సూచిస్తుందంటున్న ఏఐ టెక్నాలజీ నిజానికి అత్యధిక కార్బన్ ఫుట్‌ప్రింట్స్‌కు కారణమవుతోందనీ, జలవనరులను విపరీతంగా తోడేస్తోందనీ పర్యావరణవేత్తలు ఇప్పటికే ఆందోళన చెందుతున్నారు. కానీ ఇవేవీ ఏఐని వ్యతిరేకించడానికి తక్షణ కారణాలు కాదు. ఇతర పరిజ్ఞానాలు కనీసం మన అంచనాలో మనిషిని సుఖపెట్టడానికి రూపొందినవి. కానీ ఏఐ ఏం చేయనుందో మనకు ఏ అంచనా లేదు! సాహిత్య ప్రపంచంలో కొంతకాలంగా ఉన్న భయం ఈ మధ్య ఒక 'ఓపెన్ లెటర్' రూపం దాల్చింది. యంత్రాలు సృష్టించిన పుస్తకాలను విడుదల చేయకూడదంటూ ఈ జూన్ నెలలో పదుల కొద్దీ రచయితలు అమెరికాలోని పెంగ్విన్ రాండమ్‌హౌజ్, హార్పర్ కొలిన్స్ లాంటి ప్రచురణకర్తలకు బహిరంగ లేఖ రాశారు.

# అరకోటి మంది ఓటర్లెక్కడ?

బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా నవీకరణ సుప్రీంకోర్టులో విచారణ దశలోనే వున్నా, పార్లమెంటులో అలజడి రేగుతున్నాఆ ప్రక్రియ తన దోవన తాను ముందుకెళ్తున్నది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ గురువారం ఆ వ్యవహారం గురించి వెల్లడించిన వివరాల ప్రకారం, లక్షమందికి పైగా ఓటర్ల ఆచూకీ లేదు. 21.6 లక్షల మంది మరణించారు. మరో 31.5 లక్షల మంది శాశ్వతంగా వేరే చోటుకు వలసపోయారు. పోలింగ్ కేంద్రం స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) అడుగుతున్నా, మరో ఏడు లక్షల మంది ఇంతవరకూ తమ పత్రాలు దాఖలు చేయలేదు. తాము ఫలానా చోట ఉంటు న్నామని రుజువులు చూపక పోయినా, బతికే ఉన్నామని చెప్పకపోయినా లేదా తగిన పత్రాలుఅందజేయక పోయినా ఈ 61 లక్షల మంది ఓటర్లు జాబితా నుంచి శాశ్వతంగా కనుమరుగవుతారు. రాష్ట్ర ఓటర్లలో వీరు 7.7 శాతం. శుక్రవారం సాయంత్రంతో వీరందరికీ గడువు ముగిసిపోయింది. సవరించిన ఓటర్ల జాబితా ఆగస్టు 1న విడుదలవుతుంది. అయితే సెప్టెంబర్ 1లోగా ఎవరైనా జాబితాలో తమ పేరు లేదని ఫిర్యాదు చేస్తే పరిశీలించి, తగిన పత్రాలున్న పక్షంలో వారిని చేర్చి తుది జాబితా విడుదల చేస్తారు. నకిలీ లేదా విదేశీయులుగా గుర్తించిన వారిని తొలగించటం కోసం ప్రారంభించిన ఈ ప్రక్రియ దేశ చరిత్రలోనే మొట్టమొదటిది. 'పరిశుద్ధమైన' ఓటర్ల జాబితా రూప కల్పనే తమ లక్ష్యమని జ్ఞానేశ్ చెబుతున్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ స్వచ్ఛతా కార్యక్రమాన్ని స్వాగతించాల్సిందే. ఎందుకంటే ప్రజాస్వామ్య వ్యవస్థ సక్రమంగా నడవాలంటే మెజారిటీ ఆమోదం పొందిన ప్రభుత్వాలు ఏర్పడాలి. ప్రజల ఆదరణ ఉన్నవారే పాలకులు కావాలి. నకిలీ ఓటర్లు లేదా ఈ దేశ పౌరులు కానివారు ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే స్థితి ఉంటే ఆ ఎన్నికలే ప్రహసన ప్రాయమవుతాయి. ఎన్నికలు సజావుగా పూర్తవుతున్నాయన్న భావన వల్లే ఫలితాలు వెలువడ్డాక అధికార మార్పిడి శాంతియుతంగా పూర్తవుతోంది. గత దశాబ్దాలతో పోలిస్తే ఎన్నికల హింస గణనీయంగా తగ్గింది. ఇలాంటి కారణాల వల్లే విదేశాల ఎన్నికలకు మన ఈసీ అధికారులు పరిశీలకులుగా వెళ్తున్నారు. వారు సూచిస్తున్న మార్పులకు ఎంతో విలువ ఉంటున్నది. కానీ గత ఏడాది, రెండేళ్లుగా ఈసీ వ్యవహార శైలిపై విమర్శలూ, ఆరోపణలూ వెల్లువెత్తు తున్నాయి. వాటిపై అసలే స్పందించకపోవటం లేదా మరిన్ని సందేహాలు కలిగే రీతిలో జవాబీ యటం రాజకీయ పక్షాలకు ఆశ్చర్యం కలిగిస్తోంది. బిహార్ ఎన్నికల జాబితా సంగతే తీసుకుంటే సుప్రీంకోర్టు సూచించిన ఆధార్, రేషన్ కార్డు వగైరాలు పరిశీలనకు పనికి రావని అది ఎందుకు తిరస్కరించిందో అంతుపట్టదు. ఆధార్‌ను ప్రారంభించినప్పుడు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ కార్డే ఇకపై సర్వస్వమని, దాని ఆధారంగానే పథకాల వర్తింపు అయినా, పౌరుల గుర్తింపయినాఉంటుందన్నారు. కానీ జరుగుతున్నది అందుకు విరుద్ధం. మరి విశ్వసనీయత లేని ఆధార్‌ను అన్నిటికీ అనుసంధానం చేయటం ఎందుకు? ఇప్పటికీ ఆ కార్డు సంపాదించటానికి సాధారణ పౌరులు తలకిందులవుతున్నారు. పుట్టిన చోటే నవజాత శిశువులకు ఆధార్ అందేలా తాజాగా కేంద్రం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అటువంటి కార్డు ఓటరు గుర్తింపునకు పనికిరాదని ఈసీ ఎలా చెబుతుందో అర్థంకాని విషయం. పౌరుల్ని గుర్తించటమనే ప్రక్రియ అన్యులకు అసాధ్యమని, కేవలం తామే సమర్థులమని ఆ సంస్థ చెప్పదల్చుకుంటే దాన్నెవరూ అంగీకరించరు. ఎన్నికల విశ్వసనీయతపై సందేహాలు తలెత్తటంపై ఆంధ్రప్రదేశ్ మొదలుకొని మహారాష్ట్ర, హరియాణాల వరకూ ఎన్ని ఉదాహరణలైనా చూపొచ్చు. ఏపీ సంగతే తీసుకుంటే... అక్కడ ఓటింగ్‌కు గడువు ముగిసి కేవలం ప్రాంగణంలో ఉన్న వారితో పోలింగ్ పూర్తి చేయటానికి అర్ధరాత్రి వరకూ సమయం పట్టింది. అలా వేచివున్నవారి సంఖ్య ఏకంగా 51 లక్షలు! ఇది నమ్మేలా ఉందా? ఇక పోలింగ్ శాతంపై మొదటి, చివరి ఈసీ ప్రకటనల్లోని అంకెల మధ్య 12.5 శాతం తేడావచ్చింది. ఇది గతంలో ఎప్పుడూ ఒక శాతం మించిలేదు. ఇందువల్ల సగటున ఒక్కో అసెంబ్లీ స్థానంలో అదనంగా 28,000 ఓట్లు, లోక్‌సభ స్థానంలో 1.96 లక్షల ఓట్లు అమాంతం పెరిగిపోయాయి. తటస్థ సంస్థల లెక్కల ప్రకారం ఇది 87 అసెంబ్లీ స్థానాల గెలుపోటముల్ని తారుమారు చేసింది! వేరే రాష్ట్రాల్లోనూ ఇలాంటి ధోరణే కనబడిందని అక్కడి విపక్షాలు భగ్గుమంటున్నాయి. ఈ సందేహాలకు సక్రమమైన జవాబు చెబితే బిహార్‌లో చేపట్టిన 'సర్'పై పెద్దగా అభ్యంతరాలు వచ్చేవి కాదేమో! కానీ ఆ సంస్థ తనకు తోచినప్పుడు మాట్లాడటం తప్ప జవాబుదారీతనాన్నీ, బాధ్యతాయుత వర్తననూ కనబరచటం లేదు. సందేహాలు పటాపంచలు చేద్దామన్న పట్టుదలను ప్రదర్శించటం లేదు. ఈసీ న్యాయబద్ధంగానే వ్యవహరిస్తున్నాననుకోవచ్చు. కానీ అలా అందరూ అనుకునేలా తన వ్యవహార శైలి వుండాలి. ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థకైనా ఇది తప్పనిసరి. అందునా ప్రభుత్వాల తలరాతలను మార్చే కీలకమైన వ్యవస్థగా ఉన్న ఈసీకి ఇది మరింత ప్రాణప్రదం. దేశంలో ఉత్తరప్రదేశ్, బిహార్‌ల నుంచి వలసలు ఎక్కువుంటాయి. అలాంటిచోటఇంత తక్కువ వ్యవధిలో ఎక్కడెక్కడినుంచో పనులు మానుకుని వచ్చి ఓటర్లుగా నమోదు చేసు కోవటానికి అవసరమైన పత్రాలు సేకరించి సమర్పించటం బడుగు జీవులకు సాధ్యమేనా? అందుకే సర్వోన్నత న్యాయస్థానం సూచించిన ఇతర ప్రత్యామ్నాయాల గురించి కూడా ఈసీ పరిశీలించాలి. ఈ మాదిరి సవరణకు దేశవ్యాప్త ఆదరణ లభించాలంటే ఇది తప్పనిసరి.

# హక్కును కోరే వారు బాధ్యతను పంచుకోవాలి

**-టీజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు**

**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** తెలంగాణ జనసమితి పార్టీ పేరుతో ఖమ్మం జిల్లాలో కొన్ని చోట్ల పార్టీ నాయకత్వానికి సమాచారం లేకుండా సమావేశములు జరుపుతున్నట్లు అందిన సమాచారం మేరకు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ టీజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు తీవ్రంగా ఖండించారు. నిన్న ఆయన ఖమ్మంలో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో తెలంగాణ జన సమితి పార్టీ కి సంబంధించి ఎలాంటి సభలు సమావేశాలు జరిపేందుకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇటీవల వాట్సప్ లో వచ్చిన సమాచారం నేలకొండపల్లిలో జిల్లా జనరల్ బాడిసమావేశం జరుపుతున్నట్లు కొంతమంది చేస్తున్న ప్రచారం కడు బాధ్యతారాహిత్యంగా వుంది. ఇటీవల ఉమ్మడి జిల్లాలో పలు పార్టీ కార్యక్రమాలలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఉద్యమ రథసారధి ప్రొఫెసర్ కోదండరాం ఖమ్మం జిల్లాకు సంబంధించి ఇద్దరు ప్రతినిధులను అడహక్ కమిటి అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా ప్రకటించి 11మంది సభ్యులను నియమించడం జరిగినది. దానికి అధ్యక్షుడిగా బోనకల్ మండల వాసి తెలంగాణ ఉద్యమంలో మొదటి నుండి పనిచేసిన షేక్ సర్దార్ హుస్సేన్ ని నియమించడం జరిగినది. జిల్లాలో పార్టీకి సంబంధించిన ఏ కార్యకలాపాలు నిర్వహించాలన్నా సదరు అధ్యక్షుని అనుమతి మరియు ముందస్తు సమాచారముతో కార్యక్రమాలు నిర్వహించాలే తప్ప హక్కును మాత్రమే కోరే బాధ్యతలు పంచుకోలేని వ్యక్తులకు పార్టీ నాయకత్వాన్ని కాదని స్వంత నిర్ణయాలు తీసుకొని పార్టీని బలహీనపర్చవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. అగస్టు మూడవ వారంలో రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫేసర్ యం కోదండరాం విదేశీ పర్యటన నుండి తిరిగి వచ్చిన తరువాత మాత్రమే జిల్లాలో పూర్తి స్థాయి జిల్లా కమిటిని పార్టీ కార్యక్రమాలు జరుపబడును. షేక్ సర్ధార్ హుస్సేన్ నేతృత్వంలో జరిగే కార్యక్రమాలు మాత్రమే పార్టీ అధికారిక కార్యక్రమాలు అవుతాయి. ఇతరులు వేరెవరు అయినా పార్టీలో పదవులు వున్నట్లు చెప్పుకునే వారైనా/నటించే వారైనా పార్టీ పేరుతో ఎలాంటి కార్యక్రమము చేపట్టినా క్రమ శిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో పార్టీ నాయకులు గత సంవత్సరం జులై 29న రాష్ట్ర పార్టీ నియమించిన ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ అయిన నా వద్ద క్రియాశీల ప్రాధమిక సభ్యత్వ పుస్తకాలు తీసుకున్న వారు నేటికి నాకు అప్పగించలేదు. సత్వరం సభ్యత్వ పుస్తకములు సభ్యుల వివరములు అందుకు సంబంధిన సభ్యత్వ రొక్కము అగస్టు 5 లోపు నాకు అప్పగించవలెను. జాప్యం లేకుండా పార్టీ అప్పగించిన బాధ్యతలను సమగ్రంగా సంపూర్ణంగా నిర్వహించి పార్టీ



అభివృద్ధికి దోహదపడాలని లేని యడల వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని మరోసారి హెచ్చరిస్తూ వీరి కార్యక్రమాలను నిలుపుదల చేయకుండా పార్టీలో గందరగోళం సృష్టించడం మానుకొని పార్టీ ఎదుగుదలకు సహకరించాలని కోరుతూ వీరి చర్యలను రాష్ట్ర కమిటి దృష్టికి తీసుకొని వెళ్ళడం జరుగుతుందని హెచ్చరించారు.

## జర్నలిస్టులు నిరాదారమైన వార్తల జోలికి వెళ్ళకండి

**-ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఉప్పల లక్ష్మణ్**




**ఖమ్మం (సూర్య ప్రతినిధి )** జర్నలిస్టులు నిరాదారమైన వార్తల జోలికి వెళ్ళో ద్దని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఉప్పల లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని టీటీడీసీ కాన్ఫరెన్సర్ హాల్ లో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ)రాష్ట్ర కార్యవర్గ సమావేశం టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు రమణ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల మాట్లాడుతూ వార్త సేకరణలో ఎవరి ప్రయివసికి విఘాతం కల్గించరాధన్నారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలపై ప్రభుత్వనికి విజ్ఞపణలు ఇచ్చామన్నారు. చిన్న పత్రికల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాము అన్నారు. అర్హతగల జర్నలిస్టులకు యాక్రిడిటేషన్ లు అందేలా చూడాలని టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు కదిరి వెంకట రమణ రావు ప్రభుతాన్ని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై టీజేఏ ఎప్పటికప్పుడు స్పందిస్తుందన్నారు. జర్నలిస్ట రాయితీ జర్నలిస్టు రైల్వే పాస్ ల పునరుద్దరణకోసం కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తెస్తున్నాం అని ఇప్పటికే అనేక సార్లు కేంద్ర మంత్రులు ఎంపీల దృష్టికి తీసుకెళ్లినట్లు జాతీయ జర్నలిస్ట్ సంఘం(ఎన్ యూ జే(ఐ) ఉపాధ్యక్షులు ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్ అన్నారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై 9 తీర్మాణాలు చేసి ఆమోదించారు. సమావేశంలో టీ జే ఏ రాష్ట్ర కార్యదర్శి ఎం ఆర్. గౌరీ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగారపు నాగస్వామి మత్తి రామకృష్ణ జిల్లా నాయకులు దోమల కిరణ్ బి సురేందర్ వి లెనిన్ బాబు రాంబాబు నాగేశ్వరరావు బి రమేష్ మహేష్ తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివిధ జిల్లాల నుండి వచ్చిన టి జె ఏ నాయకులు పాల్గొన్నారు.

## కుమ్మర్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**:దరిపల్లి ప్రవీణ్ కుమార్**



**చౌటుప్పల్.జులై 27.ప్రభాత సూర్య:** కుమ్మర్లు ఆర్థికంగా,విద్య, వైద్య,రాజకీయ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం కో కన్వీనర్ గోపాల్ ఇతర సభ్యులతో కలిసి చౌటుప్పల్ మండలం నూతన కమిటీ ఏర్పాటు కోసం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి దేవాలయాల్లో కుమ్మర్లను పూజారిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుమ్మర్లకు పింఛన్లు అందించాలని కోరారు. కుండలు తయారు చేసే మట్టిని ఉచితంగా వారికి అందించాలని కోరారు. నూతన కమిటీ ఏర్పాటును శుక్రవారం ఆగస్ట్ ఒకటో తారీకు చౌటుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. అధిక సంఖ్యలో చౌటుప్పల్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ లో సభ్యులుగా కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడూరి డిసిఎం ఆంజనేయులు, చినగారి బలరాం, సత్యనారాయణ, గుమ్మడల్లి భాస్కర్, సిలివేరు శ్రీనివాస్, చిన్న కొండూరు మాజీ ఉప సర్పంచ్ తీగుళ్ళ చంద్రయ్య,తీగుళ్ల నరసింహ,సిలివేరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో దూదేకుల సంఘ నూతన కమిటీ కి సన్మానం



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి )** ఖమ్మం స్థానిక గొల్లగూడెం రోడ్డులో గల యాదవ సంఘం భవనం నందు జరిగిన కార్యక్రమంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర నూరుభాష దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా నియమితులైన షేక్ బడే సాహెబ్ కి ఖమ్మం జిల్లా అధ్యక్షులు లషేక్ సలీమ్ కి తెలంగాణ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మం డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ( మాజీ డిసిసిబి చైర్మన్ తెలంగాణ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు)యాదవ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా గోపాలాపురం రాష్ట్ర ఆర్గనైగింగ్ సెక్రెటరీ మహ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండయిగూడెం జిల్లా నాయకులు షేక్ అన్వర్ పాషా రియల్ ఎస్టేట్ జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు న్యాయం చేయాలి

**: కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి**



**సంస్థాన్ నారాయణపురం, జూలై 27( ప్రభాత సూర్య ):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం మండల కేంద్రంలో ఉద్యమకారుల కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి ఆధ్వర్యంలో ఉద్యమకారుల మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. చైర్మన్ సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని ఎంతో శ్రమకోర్చి కష్టనష్టాలు భరించి, తెలంగాణ సాధనలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని కోరారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఆ విధంగా ఉద్యమ కార్యచరణ ఏవిధంగా ముందుకు పోవాలి, మన మన హక్కులను ఏ విధంగా అమలు చేసుకోవాలి అనే అంశాలపై సూచనలు, సలహాలు అందరి అభిప్రాయలను తీసుకొని చర్చించడం జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమకారుల పాత్ర కీలకమని, మాకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని అన్నారు. అదేవిధంగా ఉద్యమకారుడు శ్రీరాముల నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నమని ఉద్యమకారుల సమస్యను పరిష్కరించే వరకు మరొక ఉద్యమానికి శ్రీకారం చుట్టేందుకు ఉద్యమ కార్యచరణ చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు. మండల వ్యాప్తంగా ఉద్యమకారులందరిని సమన్వయం చేసుకొని వచ్చే నెలలో మరొక సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి, ఆర్గనైజ్ సెక్రటరీ గండమల్ల శ్రీనివాస్, ఆర్ రాజేంద్రప్రసాద్, ప్రజా ఉద్యమ కళాకారుడు డోలక్ యాదగిరి, మట్టి రమేష్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గాజుల యాదగిరి, ఉద్యమకారులు దేప విప్లవ రెడ్డి, తెలంగాణ బిక్షం, గుర్రాల పరమేష్, రాచకొండ గిరిబాబు, భూపతి రాములు,మట్టి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల వేడి

**బరిలో దిగడానికి ఆశావాహుల కసరత్తు**




**సంస్థాన్ నారాయణపూర్, జూలై 27 (ప్రభాత సూర్య)** స్థానిక సంస్థల ఎన్నికలను రెండు నెలల్లో పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశించడంతో ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయడానికి ప్రభుత్వం సంబంధిత అధికారులకు పనులను వేగవంతం చేసింది. దీంతో ఎన్నికల బరిలో నిలబడడానికి అశావాహులు తమ ప్రయ త్నాలను ముమ్మరం చేస్తున్నారు. జడ్పీటీసీ, ఎంపి టీసిలతో పాటు సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సరాల కాలంపైగా పూర్తి కావడంతో స్థానిక పాలన, పంచాయతీల పాలన కుంటుపడింది. పంచాయితీల నిర్వహణకు ప్రత్యేక అధికారులను నియమించినప్పటికి గ్రామస్థాయిలో అనేక సమ స్యలు పేరుకపోయాయి. సమస్యలు ఉధృతం అవుతున్నాయి. అతి త్వరలో ఎన్నికలు జరగాల్సి వుండడంతో గ్రామాల్లో బరిలో నిలిచే ఉత్సాహులు ఎన్నికలో వాడివేడిగా ఉరకలు వేస్తు న్నారు. ఎన్నికల బరిలో నిలబడడానికి సమీకర ణలను సరిచూసుకుంటున్నారు. ప్రధానంగా యువత మనోభావాలను పరిగణలోనికి తీసుకోని యువ ఓటర్ల అంతరంగాన్ని అంచనా వేస్తు న్నారు. ( గామాల్లో పట్టున్న పెద్దల అండ తమ వైపు ఏ మేర వుందో వాకబు చేస్తున్నారు. వారిఅశీస్సులు సొంతం చేసుకునే మార్గాలను అన్వేషి స్తున్నారు. ఎవరితో కాకపట్టిస్తే తమ వైపు పెద్దల చూపు పడుతుందని మంతనాలు జరుపుతు న్నారు. మహిళా, యువజన, కుల సంఘాలను ఎర వేయడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకుం టున్నారు. ప్రధానంగా రాజకీయ నాయకుల ప్రత్యక్ష పరోక్ష బలం కోసం పావులు కదుపు "తున్నారు. తమ మంచితననాన్ని స్పష్టం చేయడా నికి ఎదుటి వారి బలహీనతలను ఎత్తి చూపాలనే నెపంతో స్ట్రాటజీలను సిద్ధం చేసుకుంటున్నారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్లో రైతులకు అండగా నిలుస్తూ అవసరమైన సహాయ సహకారాలందిస్తు మంచి వానిగా గుర్తింపుకు తహతహలాడుతు న్నారు. అతి త్వరలో ఈ ఎన్నికల కోలాహలం మరింత ఊపందుకోనుంది.

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి



**సంస్థాన్ నారాయణపురం, జూలై 27( ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమాన్ని ముస్లిం మైనార్టీ నాయకులు రహీం షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి తో కలిసి అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ కలాం దేశానికి చేసిన సేవలను, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. విద్యార్థులు ఆయన స్ఫూర్తిని అందిపుచ్చుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు కాజా బాయ్, అడ్డు, ఫిరోజ్, ఎండి అబ్బు, ఆశు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ నల్గొండ ఫార్మసీ ప్రారంభం



**నల్గొండ జులై 27 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్రంలోని ఆదివారం రామగిరి సెంటర్ సమీపంలో నూతనంగా శ్రీ నల్గొండ ఫార్మసీ షాపును మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అబ్బగోని రమేష్ గౌడ్ గుమ్మల మోహన్, రెడ్డి ప్రారంభించారు. అనంతరం షాపు నిర్వాహకులు నోముల ఉపేందర్ మాట్లాడారు శ్రీ నల్లగొండ ఫార్మసీలో నాణ్యమైన కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్, రిటైల్, హెూల్ సేల్ కు అమ్మడం జరుగుతుంది ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, రాకేష్, అయోధ్య,, సైదులు సతీష్ తదితరులు పాల్గొన్నారు

## తుర్కయంజాల్ లో ఘనంగా పోచమ్మ బోనాలు




**తుర్కయంజాల్,జూలై 27, ప్రభాత సూర్య:** తుర్కయంజాల్లో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం అమ్మవారికి మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలతో బోనాల ఊరేగింపు కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయరారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ చెవుల దశరథ, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేశ్, నాయకులు చెవుల నరేందర్, ఓనమాల చక్రపాణి, ఓనమాల వేణుగోపాల్, కడారి గణేష్, రావుల యాదయ్య, కడారి రాజు, శీలం లక్ష్మయ్య, తావుల జగన్, చెవుల విష్ణు,నల్లవెల్లి కార్తీక్, ఎడ్ల దామోదర్,భానుప్రసాద్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మొగుదాల వారి నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి**



**సంస్థాన్ నారాయణపూర జూలై 27( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర మండల కేంద్రానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత మొగుదాల శంకరయ్య - అండాలు దంపతుల కుమారుడు భాను ప్రకాష్- మనిషా దంపతుల నిశ్చితార్థ కార్యక్రమం కర్మంఘాట్ లోని అలంపల్లి కాంప్లెక్స్ లో వారి నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ రుద్ర రాములు, ముగుదాల సత్తయ్య గౌడ్, చిలువేరు అంజయ్య, మాజీ ఎంపీటీసీ బచ్చనాగోని గాలయ్య, పందుల యాదగిరి గౌడ్, మల్లారెడ్డి, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పందుల నరసింహ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఉప్పల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ జగన్



**కుత్బుల్లాపూర్, జులై 27 (ప్రభాత సూర్య) :**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దూం నగర్ లో శ్రీ శ్రీ మల్లన్న ఆలయంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు . ఆలయ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్, గూడ సంతోష్, నర్సింగ్, ప్రేమ్ ఆలయ కమిటీ సభ్యులు, సుజిత్ కుమార్, కిషన్, భాస్కర్, ఎలంధర్, సురేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఐటి కళాశాలలో ఉజ్వల భవిష్యత్ కు అడుగులు







-విద్యార్థుల భవితకు బంగారు బాటలు
-ఎస్ఆర్ఐటి కళాశాల నుంచి విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన అడుగులు
-ఎస్ఆర్ఐటి కళాశాలలో ఘనంగా మూడవ గ్రాడ్యుయేషన్ డే..
-ముఖ్య అతిథులుగా హాజరైన జేఎన్టీయూ ప్రొఫెసర్ కె. హేమచంద్రారెడ్డి, జేఎన్టీయూ ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి.

**అనంతపురం, జూలై 27( ప్రభాత సూర్య):** బుక్కరాయసముద్రం మండల పరిధిలో ఉన్న ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి జేఎన్టీయూ మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్, రాష్ట్ర మాజీ ఉన్నత విద్యా మండలి అధ్యక్షుడు కె. హేమచంద్రారెడ్డి, మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా. వి. వేణుగోపాల్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి హాజరయ్యారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 620 మంది విద్యార్థులకు ప్రొఫెషనల్ సర్టిఫికెట్లు అందజేశారు. ఉన్నత లక్ష్యాలవైపు విద్యార్థులను నడిపిస్తున్న ఎస్ఆర్ఐటి": ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ..2008లో స్థాపితమైన ఎస్ఆర్ఐటి కళాశాల నాణ్యమైన విద్యను లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం అభివృద్ధి చెందుతోంది. కళాశాల అటానమస్ హోదా సాధించడం కళాశాల విజయానికి మరో పెద్ద మెట్టు. విద్య నాణ్యతా ప్రమాణాలతో అందిస్తూ.. అనంతపురం జిల్లాలో ప్రథమ ఇంజినీరింగ్ కళాశాలగా ఎస్ఆర్ఐటి నిలిచిందన్నారు. ఈ గ్రాడ్యుయేషన్ వేడుకలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాలలో విద్యను పూర్తి చేసి, క్యాంపస్ రిక్రూట్మెంట్ల ద్వారా ఉద్యోగాలు పొందిన విద్యార్థుల ముఖాల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. కళాశాల యాజమాన్యం, నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే దిశగా పని చేయడం అభినందనీయమన్నారు. మంచి నాణ్యతాపరమైన విద్యనందిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని, అధ్యాపకులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. ఇలానే మంచి నాణ్యమైన విద్యను ఆంధ్రప్రదేశ్‌లో అందిస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. విద్యను అందించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడం అనేది భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం." : కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డిఎస్ఆర్ఐటి కళాశాలకు అటానమస్ హోదా వచ్చిన తర్వాత ఇది మూడవ బ్యాచ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని బయటకు వెళ్తున్నదన్నారు. ఈసారి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 620 మందిలో 430 మంది విద్యార్థులు ప్రముఖ ఎంఎన్సీ కంపెనీలలో ఉద్యోగాలు పొందారని తెలిపారు. టీసీఎస్ కంపెనీలోనే 165 మందికి రూ. 4 లక్షల నుండి రూ. 9 లక్షల వరకు వార్షిక ప్యాకేజ్‌తో ఉద్యోగాలు లభించాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యను చెప్పారు. జేఎన్టీయూలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన తన భార్య జొన్నలగడ్డ పద్మావతి, తాను 8 సంవత్సరాలు లెక్చరర్‌గా పనిచేశానని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో 2008లో ఎస్ఆర్ఐటి కళాశాలను ప్రారంభించామని తెలిపారు. కళాశాల అభివృద్ధికి తాను చదివిన కాలేజీ ప్రొఫెసర్ల మద్దతు, అలాగే ఎస్ఆర్ఐటి కళాశాల అధ్యాపకులు అందరూ కలిసికట్టుగా పనిచేసిన ఫలితంగా ఈ రోజు కళాశాల ఈ స్థాయికి చేరుకుందని చెప్పారు. కళాశాల ప్రారంభం నుండి ఇప్పటివరకు 7,500 మంది విద్యార్థులు తమ విద్యను పూర్తిచేసుకొని బయటకు వెళ్లారని, అందులో 6,000 మందికి మంచి ఉద్యోగాలు లభించాయని, మరో 1,000 మంది ఉన్నత విద్య కోసం వెళ్లారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతు కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపడం తమ అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పేదవారి జీవితాలు మారాలంటే విద్యే ఒకటే మార్గమని పేర్కొంటూ, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి కుటుంబాల్లో వెలుగులు నింపడం గర్వకారణమన్నారు. ఈ విధంగా నాణ్యమైన విద్యను అందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కళాశాల అభివృద్ధికి తోడుగా నిలుస్తున్న అధ్యాపకులు మరియు సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జేఎన్టీయూ ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...పిల్లలకు మంచి విద్యను అందిస్తూ విద్యారంగంలోనూ , ఉద్యోగాల కల్పనలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలుస్తున్న ఎస్ఆర్ఐటి కళాశాల యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. బాలకృష్ణ, వైస్ చైర్మన్ డా. రంజిత్ రెడ్డి, కళాశాల ఆధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలను సంఘటితం చేసి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ం టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, జులై 27 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ లోని హేమ దుర్గా పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ కంఠంలో భాగమైన సేవాదళ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఇది ఆనాదిగా కాంగ్రెస్ పార్టీ నాటి నుంచి నేటి వరకు సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రతినెల చివరి ఆదివారం ఈ కార్యక్రమం చేసుకోవడం ఆనవాయితీ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీ ఏకంగా ఉండి చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు కూడా కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి అన్ని విషయాలను ప్రజలకు చేరవేయాలని, ప్రజలను సంఘటితం చేయాలని ప్రజలు అంతా ఏకవంతంగా ముందుకు సాగాలని అన్నారు. భారతదేశం అంతా కూడా ఏకధాటిగా కలిసిమెలిసి ఉండాలి. కులమత వర్గాలకు అతీతంగా అన్ని వర్గాలు అన్ని మాతాలు అన్ని ప్రాంతాలు మమేకమై దేశమంతా ఏకమై ముందుకు సాగాలని నాటి కాంగ్రెస్ ప్రజలు ఇచ్చిన దాన్ని దృష్టి పెట్టుకొని ఈనాటి వరకు సేవాదళ్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండా పేద ప్రజలకు అజెండా పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ ప్రతి అభిమాని ప్రతి నాయకుడు పేద ప్రజలకు అండగా ఉండాలని మన దేశంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ దళ్ టిపిసి జనరల్ సెక్రెటరీ డిస్టిక్ ఇంచార్జ్ ఎండి వాజిద్ పాషా, బొట్టు .శ్రీను, సేవాదళ్ నాయకులు అంజిద్ అలీ, ఎండి యూసఫ్ పాషా, గౌస్ భాయ్, సదత్ అక్రమ్ భాయ్, మరియు జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీరియల్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు, ఏ ఏం సి వైస్ చైర్మన్ ప్రకాష్, బీసీ సెల్ చైర్మన్ తూము సంతోష్, ఏఎంసి కూకట్పల్లి మార్కెట్ డైరెక్టర్ అయాజ్,



ఏఎంసీ బోయిన్పల్లి మార్కెట్ డైరెక్టర్ అస్లాం, కూకట్ పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండి సలీం, శివ చౌదరి, నయీం, సాయిరాం, రమణ, శ్రావణ్, వాసు, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఏం సంధ్య , సాయి తులసి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రమేశ్ లాంటి బ్రోకర్ల మాటలు పట్టించుకోవద్దు..

# బీజేపీతో పొత్తు ఉండదు

బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. ప్రాణం పోయినా సరే బీజేపీతో పొత్తు ఉండదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల సమయంలోనే బీజేపీతో పొత్తు అని వార్తలు వచ్చాయని.. అప్పుడే ప్రాణం పోయినా సరే బీజేపీతో పొత్తు ఉండదని కేసీఆర్ చెప్పారని తెలిపారు. ఈరోజుకు కూడా అదే మాట మీద ఉన్నామని పేర్కొన్నారు. సీఎం రమేశ్ లాంటి బ్రోకర్లు చెప్పే మాటలు పట్టించుకోవద్దని సూచించారు. బీజేపీ తెలంగాణకు పనికివచ్చే పార్టీ కాదని.. బీఆర్ఎస్ భావజాలం వేరు.. బీజేపీ భావజాలం వేరు అని కేసీఆర్ చెప్పారని జగదీశ్ రెడ్డి తెలిపారు. చిన్న, పెద్ద బ్రోకర్లు మాట్లాడితే అది పట్టించుకోవద్దని.. చంద్రబాబు నాయుడు అలాంటి వారికే పదవులు ఇచ్చారని అన్నారు. సీఎం రమేశ్ ఇంటికి నేను కూడా మిత్రునిగా వెళ్ళాను. ఆయన ఇంటికి కేటీఆర్ లేదా నేను వెళ్తే తప్పు ఏంటి అని ప్రశ్నించారు. సీఎం రమేశ్ ఢిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి ఇంట్లోనే ఉంటున్నాడని జగదీశ్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ తుగ్లక్ రోడ్డులోని 23వ బంగ్లాలో ఉన్న రేవంత్ రెడ్డి ఇంట్లోనే సీఎం రమేశ్ ఇంట్లోనే ఉంటున్నాడు.. ఆ సీసీ టీవీ ఫుటేజి తీద్దామా అని నిలదీశారు. సీసీ టీవీ ఫుటేజ్‌లు తీయాలంటే సీఎం రమేశ్ తన జీవితకాలంలో ఎక్కువగా చంద్రబాబు నాయుడు, సీఎం రేవంత్ రెడ్డి ఇంట్లో ఉంటారన్నారు. తమను భయపెడితేనే బీజేపీలోకి వెళ్లామని సీఎం రమేశ్ తనతో చెప్పారని జగదీశ్ రెడ్డి తెలిపారు. తాను బీజేపీలోకి వెళ్లినా కూడా ఎప్పటికీ చంద్రబాబు మనుషులమే అని ఆయన చెప్పారని అన్నారు. కవిత జైలుకు వెళ్తే బెయిల్ ఇచ్చేది కోర్టు.. ఆమె విషయంలో పార్టీని బీజేపీలో విలీనం చేస్తామని కేటీఆర్ ఎట్లా అంటారని ప్రశ్నించారు. కేటీఆర్ భాష విషయంలో ఒక్క అక్షరం తప్పు లేదని.. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో బీజేపీ ఎంపీ మధ్యవర్తిత్వం వహించారని కేటీఆర్ ముందే చెప్పారన్నారు. పథకం ప్రకారం



బీజేపీ, చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి కలిసి డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక కేసీఆర్ అని జగదీశ్ రెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో దేశ ప్రభుత్వాన్ని నడపటంలో కేసీఆర్ కీలకం అవుతారని తెలిపారు. తాత్కాలికంగా మీరు నాలుగు రోజులు సంతోషపడవచ్చని అన్నారు. బీజేపీ వచ్చి బీఆర్ఎస్ పార్టీలో విలీనం అవుతామన్నా కేసీఆర్ ఒప్పుకోరని స్పష్టం చేశారు. కులం ప్రస్తావన తెలంగాణ రాజకీయాల్లో ఉందా. ఏపీలో కులం గురించే మాట్లాడతారని తెలిపారు. కులగజ్జి శిష్యుడు రేవంత్ రెడ్డికి అంటుకుందని అన్నారు. రుత్విక్ కంపెనీ నాది కాదు అన్న సీఎం రమేశ్.. ఆ మాటలకు కట్టుబడి ఉంటారా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి ఆఫీసు నుంచి వచ్చిన స్క్రిప్టునే సీఎం రమేశ్ చదివారని విమర్శిం చారు. బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తే ఇంకా బీఆర్ఎస్ ఎక్కడ కలుస్తుందని ప్రశ్నించారు. సీఎం రమేశ్ ఎప్పుడూ బీజేపీ ఆఫీస్‌కు వెళ్లలేదని.. మమ్మల్ని చేయి విరిసి బీజేపీలో చేర్చుకున్నారని అన్నారు. ఆయనకు బీజేపీలో అంత సీన్ లేదు. ఆయనను ఎక్కడ ఉంచాలో బీజేపీ వాళ్ళు అక్కడే ఉంచుతారని తెలిపారు.

## విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రిక అందజేత



**చౌటుప్పల్,జూలై 27.ప్రభాత సూర్య** చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో ముదిరాజుల కులదేవత శ్రీ పెద్దమ్మ తల్లి నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంను ఈనెల 31న అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి, శ్రీ ఆది మహావిష్ణు దేవాలయం కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డికి, చౌటుప్పల్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ లకు ఆదివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షులు జిన్నమొని రామకృష్ణ, కానుగు జంగయ్య, కాను యాదయ్య, గట్టు సుధాకర్, చింతల్ నరసింహ, గట్టు మల్లేష్, గట్టు లింగస్వామి, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, దోనూరి జంగారెడ్డి, కొండ విజయ్, పాక రాము తదితరులు పాల్గొన్నారు.

## మీది ప్రజా ప్రభుత్వం కాదు.. ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం




**హైదరాబాద్ :** కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. మీది ప్రజా ప్రభుత్వం కాదు.. ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం అని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ గురుకుల పాఠశాలలో చోటు చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ అంటే ఇంత భయమైనప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకొని పాలన చేయవచ్చు కదా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. మీది ప్రజా ప్రభుత్వం కాదు ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం. మీ కాంగ్రెస్ పాలన చూసి తెలంగాణలో పెళ్లయిన జంటలు పిల్లలను కనడానికి కూడా జంకుతున్నరు. ఇప్పటికే కన్న బిడ్డలను మీ బడులకు పంపడానికి భయపడుతున్నరు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. మీరు మాత్రం ఇవేమీ పట్టనట్టుగా మా భావితరాల భవిష్యత్తును బొంద పెట్టి 'ఆంధ్ర' బీజేపీ కాంట్రాక్టర్ సీయం రమేష్ తో కలసి భవిష్యత్ నగరాన్ని నిర్మిస్తమంటున్నరు! కేవలం మీ నలుగురు అన్నదమ్ముల భవిష్యత్ బాగుంటే చాలా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు.

## మానకొండూరులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గోల్డెన్ జూబ్లీ ఉత్సవంలో పూర్వ విద్యార్థుల సంబురాలు

**మానకొండూర్ :** 50 ఏండ్ల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు ఒకచోట గుమిగుడి వారి చిన్ననాటి మధురస్మృతులను నెమరేసుకున్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో 1975-76 సంవత్సరం పదవ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ముంజంపల్లి ఆత్మీయ సమ్మేళన కార్య క్రమాన్ని నిర్వహించారు. మొదటగా ప్రాంగణానికి చేరుకున్న వారందరూ కలిసి సరస్వతీ ప్రార్థన చేసి, పరిచయాన్ని కార్యక్రమాన్ని చేశారు. నాటి మిత్రులు కొందరు మరణించినందున వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. నాటి మరువలేని మధుర జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఆపదలో ఉండే వారి కుటుంబాలకు అండగా ఉండాలని, వారిని కాపాడుకునే బాధ్యతను మనమే చేపట్టాలని ప్రతిన భూనారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి నాగరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు సింగిరెడ్డి ఎల్లారెడ్డి, వేదవాణి, పూర్వ విద్యార్థులు ఉన్నారు.

## వడ్డీతో కలిసి రూ.22 కోట్లు అప్పు చెల్లించినా.. చంపుతామంటున్నారు!

**అప్పు చెల్లించినా చంపుతామని బెదిరిస్తున్నారు**

**మోకిల పీఎస్‌లో బాధితుడి ఫిర్యాదు**

**హైదరాబాద్:** తీసుకున్న అప్పు వడ్డీతో సహా చెల్లించినప్పటికీ తన భూమిని రిజిస్ట్రేషన్ చేయకపోగా చంపుతామంటూ బెదిరిస్తున్నారని ఓ వ్యక్తి శనివారం మోకిల పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మోకిలకు చెందిన ఫరీద్ కుటుంబ అవసరాల నిమిత్తం 2021లో తన భూమిని హైదరాబాద్‌కి చెందిన సునీల్ కుమార్అహుజా, అశీ అహుజాలకు రిజిస్ట్రేషన్(తాకట్టు) చేసి, రూ.17 కోట్లు అప్పుగా తీసుకున్నాడు. 2022 డిసెంబర్‌లో వడ్డీతో కలిసి రూ.22 కోట్లు చెల్లించాడు. అనంతరం భూమిని తిరిగి రిజిస్ట్రేషన్ చేయాలని కోరగా కాలయాపన చేస్తూ వచ్చారు. కాగా మొదటి నుంచి ఫరీద్ భూమి కబ్జాలో ఉన్నాడు. ఈ క్రమంలో శుక్రవారం సునీల్, అశీష్ భూమి వద్దకు చేరుకుని అతనితో గొడవ పడ్డారు. ఫొటోలు, వీడియోలు తీస్తూ చంపేస్తామని బెదిరించారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వీరబాబు తెలిపారు.

## కరీంనగర్ అట్టహాసంగా అభిషేకాలు



**కమాన్చౌరస్తా :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని భగత్ నగర్ హరిహర క్షేత్రంలో శ్రావణమాసం సందర్భంగా ఆదివారం ఉదయం గణపతి హోమం అనంతరం 108 కలశాలతో అయ్యప్ప స్వామి, శ్రీ సీతారామచంద్ర స్వాముల ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంగళంపల్లి రాజేశ్వర శర్మ, డింగరి చాణక్య, శ్రీనివాస శర్మ, మూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ యాగండ్ల అనిల్ కుమార్ గౌడ్, దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే కాంతరెడ్డి పాల్గొని పూజల్లో భాగస్వాములయ్యారు. ఇక్కడ ధర్మకర్తల మండలి సభ్యులు సత్యనారాయణ, శ్రీనివాస్, కవిత, కృష్ణ, ఆనంద రెడ్డి, సిబ్బంది, నాయకులు పొన్నం శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ఉదయాన్నే గ్లాసుడు వేడి నీళ్లు తాగారంటే?



వర్షాకాలం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. చల్లని గాలి, మేఘాలు, వర్షం అన్నీ మనసుకు ప్రశాంతతను కలిగిస్తాయి. అయితే ఈ కాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. చిన్న విషయాలను కూడా విస్మరించకూడదు. ఆహారం, నీరు సహా అన్నీ సరిగ్గా తీసుకోవాలి. వేసవిలో మనం చల్లటి నీరు తాగినట్లే, వర్షాకాలంలో గోరువెచ్చని నీరు తాగాలి. కానీ చల్లని వాతావరణంలో దాహం పెద్దగా వేయదు. దీంతో చాలా మంది ఈ కాలంలో నీళ్లు తీసుకోవడం తగ్గిస్తారు. కొంతమంది వేడి నీళ్లు తాగడానికి ఇష్టపడరు. కానీ వర్షాకాలంలో గోరువెచ్చని లేదా వేడి నీరు తాగడం చాలా ముఖ్యం అని నిపుణులు చెబుతున్నారు. ఉదయం నిద్రలేచిన వెంటనే గోరువెచ్చని నీరు తాగడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. కాబట్టి వర్షాకాలంలో వేడి నీరు ఎందుకు తాగాలి? వేడి నీరు జీర్ణక్రియ, జీవక్రియలో ఎలా సహాయపడుతుంది? ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? వంటి విషయాలు ఇక్కడ తెలుసుకుందాం.. వర్షాకాలంలో వాతావరణంలో అధిక తేమ కారణంగా బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలీంధ్రాలు వేగంగా పెరగడం ప్రారంభిస్తాయి. ఈ కారణంగానే ఈ సమయంలో ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. అంతేకాదు జలుబు, దగ్గు, గొంతు నొప్పి, కడుపు నొప్పి, విరేచనాలు, వైరల్ వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అటువంటి పరిస్థితిలో ఈ కాలంలో వేడి నీటిని తాగే అలవాటును పెంచుకుంటే అనేక వ్యాధులను నివారించవచ్చు.

**జీర్ణశక్తి పెరుగుతుంది**

ఢిల్లీలోని ఎయిమ్స్‌లోని గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ అనన్య గుప్తా ప్రకారం.. వర్షాకాలంలో వేడి నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా రోగనిరోధక శక్తి కూడా బలపడుతుంది. వేడి నీరు తాగడం వల్ల శరీరంలో పేరుకుపోయిన విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది కడుపును శుభ్రపరుస్తుంది. గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వర్షాకాలంలో కడుపు సంబంధిత సమస్యలతో బాధపడేవారికి, వేడి నీరు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

**కఫం నుంచి ఉపశమనం**

గోరువెచ్చని నీరు తాగడం వల్ల గొంతు, ఛాతీలో పేరుకుపోయిన శ్లేష్మం తొలగించబడుతుంది. అంతేకాదు, ఇది శ్వాసను కూడా సులభతరం చేస్తుంది. వర్షాకాలంలో జలుబు, దగ్గు సర్వసాధారణం. కాబట్టి గోరువెచ్చని నీరు తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది గొంతును ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇన్ఫెక్షన్లు మరింత తీవ్రం కాకుండా నిరోధిస్తుంది. గోరువెచ్చని నీరు చర్మానికి కూడా మంచిది. శరీరం లోపలి నుండి శుభ్రంగా ఉన్నప్పుడు, ముఖం మెరుపు కూడా మెరుగుపడుతుంది.

**శరీర నిర్విషీకరణ**

చాలా మంది ఉదయం నిద్ర లేవగానే నిమ్మరసం, తేనె కలిపిన గోరువెచ్చని నీటిని తాగుతారు. ఇది బరువు తగ్గడానికి సహాయపడటమే కాకుండా శరీరానికి శక్తిని ఇస్తుంది. వర్షాకాలంలో కూడా ఈ పద్ధతిని కొనసాగించవచ్చు. ముఖ్యంగా బయటి ఆహారం ఎక్కువగా తిన్నప్పుడు గోరువెచ్చని నీరు తాగడం వల్ల ఉపశమనం లభిస్తుంది. కానీ అధికంగా వేడిగా ఉండే నీటిని తాగకూడదు. ఎందుకంటే ఇది గొంతు, కడుపు లైనింగ్‌ను దెబ్బతీస్తుంది. అందువల్ల ఎల్లప్పుడూ గోరువెచ్చని నీరు తాగాలి. రోజుకు కనీసం 2 నుంచి 3 సార్లు గోరువెచ్చని నీరు తాగడం మంచిది.

## రోజూ పరగడుపునే

## 2 తులసి ఆకులను నమిలి తినడం మరిచిపోకండి..



సాధారణంగా చాలా మంది ఇండ్లలో తులసి చెట్టు ఉంటుంది. హిందువులు తులసి చెట్టును పవిత్రంగా భావించి పూజలు కూడా చేస్తుంటారు. అయితే ఆయుర్వేదంలో తులసికి ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. దీన్ని క్వీన్ ఆఫ్ హెర్బ్స్‌గా పిలుస్తారు. ఈ మొక్క ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. పలు ఆయుర్వేద ఔషధాలను తయారు చేయడంలోనూ తులసి ఆకులను ఉపయోగిస్తారు. తులసి ఆకులను 2 లేదా 3 తీసుకుని రోజూ ఉదయం పరగడుపునే నమిలి తింటుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. తులసి ఆకుల్లో అడాప్టొజెనిక్ గుణాలు ఉంటాయి. అంటే ఈ ఆకులను తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట ప్రశాంతంగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

**సీజనల్ వ్యాధులకు చెక్**

తులసి ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి అధికంగా ఉంటుంది. యూజినాల్ అనే సమ్మేళనం కూడా అధికంగానే ఉంటుంది. అందువల్ల తులసి ఆకులు యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. ఈ ఆకులను తింటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లు, రోగాలను తగ్గిస్తుంది. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి సైతం త్వరగా కోలుకుంటారు. తులసి ఆకులతో తయారు చేసే ఔషధాలను శ్వాసకోశ సమస్యలను తగ్గించేందుకు సైతం ఉపయోగిస్తున్నారు. ఈ ఆకులను తింటే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాసనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి గాలి సరిగ్గా లభిస్తుంది. ఆస్తమా ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి. తులసి ఆకులను పరగడుపునే తింటుంటే జీర్ణశక్తి పెరుగుతుంది. ఈ ఆకులను తినడం వల్ల పలు జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. దీంతో అజీర్తి ఏర్పడదు. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. తులసి ఆకులను తినడం వల్ల శరీరంలో ఉన్న వ్యర్థాలు బయటకు పోతాయి. ముఖ్యంగా జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలను శరీరం సులభంగా బయటకు పంపిస్తుంది. దీంతో శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ఈ ఆకులను పరగడుపునే తింటుంటే మలబద్దకం తగ్గుతుంది. షుగర్ ఉన్నవారికి తులసి ఆకులు ఎంతో మేలు చేస్తాయి.

## ప్రతి రోజూ జీడిపప్పు తింటున్నారా?



డ్రై ఫ్రూట్స్ లో జీడిపప్పు చాలా ప్రత్యేకమైనది. దీనికి బోలెడంత రుచి ఉంటుంది. చాలా వంటకాల్లో దీన్ని వాడతారు. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ దీన్ని చాలా ఇష్టపడతారు. జీడిపప్పు ఆరోగ్యానికి ఎంతో మంచిది. కానీ రోజూ ఎంత తినాలో, ఎన్ని తింటే శరీరానికి మంచి జరుగుతుందో చాలా మందికి తెలియకపోవచ్చు. ఇతర నట్స్ తో పోలిస్తే జీడిపప్పుకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. హల్వా, పాయసం, స్వీట్స్, బిర్యానీ, పులావ్ లాంటి వాటిలో దీన్ని తరచూ వాడుతాం. అయితే దీన్ని ఎక్కువగా తినడం మంచిదేనా..? ఎంత తినాలి..? అనే ప్రశ్నలు చాలా మందిలో ఉంటాయి. నిజం చెప్పాలంటే జీడిపప్పులో మంచి కొవ్వులు ఉంటాయి. అంతే కాదు దీని ద్వారా ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, కాపర్, విటమిన్ %బీ%2, జింక్, ఫైబర్ లాంటి శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. ఇవన్నీ శక్తినిచ్చేవి కావడం వల్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అయితే దీన్ని ఎక్కువగా తీసుకుంటే శరీరానికి హానికరంగా మారే అవకాశమూ ఉంది. సరైన మోతాదులో తీసుకుంటేనే ఉపయోగపడుతుంది. సాధారణంగా రోజుకు 5 నుంచి 10 జీడిపప్పులు తినడమే సరిపోతుంది. కొవ్వులు ప్రోటీన్ ఎక్కువ అవసరమైన వాళ్ళు 15 నుంచి 30 వరకు కూడా తీసుకోవచ్చు. కానీ బరువు పెరుగుతారనే ఆలోచన ఉంటే డైటీషియన్ సలహా తీసుకున్న తర్వాతే తినాలి. కొంతమంది రోజుకు 30కి పైగా జీడిపప్పులు తింటుంటారు. కానీ అంతగా తినడం అందరికీ మంచిది కాదు. మీరు ఆటలలో పాల్గొనేవారైనా.. బాడీ బిల్డర్ అయినా.. జీడిపప్పులు అధికంగా తినేటప్పుడు జాగ్రత్త అవసరం. ఎందుకంటే అటువంటి వ్యక్తుల శరీరంలో మెటబాలిజం వేగంగా జరుగుతుంది. అంటే వాళ్ల శరీరం తిన్న ఆహారాన్ని త్వరగా శక్తిగా మార్చేస్తుంది. దాంతో వారు ఎక్కువ శక్తిని తక్కువ సమయంలో ఖర్చు చేయగలుగుతారు. కానీ సాధారణ జీవనశైలిలో ఉన్నవారు అంత శక్తిని ఖర్చు చేయలేరు కాబట్టి ఎక్కువ జీడిపప్పులు తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కానీ సాధారణ జీవనశైలిలో ఉన్నవారు ఎక్కువగా జీడిపప్పు తింటే బరువు పెరగడం మొదలవుతుంది. ఇందులో ఎక్కువగా కొవ్వులు, క్యాలరీలు ఉండటం వల్ల ఎక్కువ మోతాదులో తీసుకుంటే ఒత్తిడి, అలర్జీలు, కడుపునొప్పులు, వాంతులు, అలసట, వాపులు లాంటి సమస్యలు రావొచ్చు. అందుకే జీడిపప్పు తినేటప్పుడు మీ ఆరోగ్య పరిస్థితిని చూసి.. సరైన పరిమితిలోనే తీసుకోవడం మంచిది. మితంగా తీసుకుంటేనే జీడిపప్పు ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

## రోజూ ఒక కప్పు మోతాదులో క్యాప్సికంను తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా?



ప్రస్తుతం చాలా మంది ఆరోగ్యంపై అంతగా శ్రద్ధ చూపించడం లేదు. సాయంత్రం అయిందంటే చాలు, అనారోగ్యకరమైన ఆహారాలనే తింటున్నారు. వేడి వేడి స్నాక్స్ అందుబాటులో ఉంటున్నాయి కనుక ఆరోగ్యకరమైన ఆహారాల జోలికి వెళ్లడం లేదు. అయితే చిరుతిళ్లను ఎప్పుడో ఒకసారి తింటే ఫర్వాలేదు. కానీ రోజూ తింటే మాత్రం అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆరోగ్యకరమైన ఆహారాలను రోజూ తినాలని వారు సూచిస్తున్నారు. అలాంటి వాటిల్లో క్యాప్సికం కూడా ఒకటని చెప్పవచ్చు. ఇది పలు రకాల రంగుల్లో లభిస్తుంది. కానీ మనం ఎక్కువగా ఆకుపచ్చ రంగులో ఉండే క్యాప్సికంనే వంటల్లో వాడుతాం. అయితే ఇందులో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. క్యాప్సికంను పెనంపై కాస్త నెయ్యి లేదా బటర్‌తో వేయించి రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు.

**రోగ నిరోధక శక్తికి..**

క్యాప్సికంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి సైతం త్వరగా కోలుకుంటారు. క్యాప్సికంలో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది చర్మాన్ని సంరక్షిస్తుంది. చర్మం కాంతివంతంగా మారేలా చేస్తుంది. దీంతో ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు పోతాయి. ముఖానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. క్యాప్సికంను తినడం వల్ల గాయాలు, పుండ్లు సైతం త్వరగా నయమవుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి వల్ల మనం తినే ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్త హీనత తగ్గుతుంది, రక్తం వృద్ధి చెందుతుంది.

**కళ్ల ఆరోగ్యానికి..**

క్యాప్సికంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌పై పోరాటం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. క్యాప్సికంను తింటే వాపులు, నొప్పులు సైతం తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉండేవారికి మేలు జరుగుతుంది. క్యాప్సికంలో కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి కనుక దీన్ని తింటే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. ముఖ్యంగా క్యాప్సికంలో ఉండే లుటీన్, జియాజాంతిన్ అనే సమ్మేళనాలు కళ్లను ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. కళ్లను రక్షిస్తాయి. దీంతో వయస్సు మీద పడడం కారణంగా కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా చూసుకోవచ్చు.

గుండెకు మేలు చేస్తుంది..

క్యాప్సికంను తింటే గుండె ఆరోగ్యానికి సైతం మేలు చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె పోటు రాకుండా ఉంటుంది. ముఖ్యంగా హైబీపీ ఉన్నవారు రోజూ క్యాప్సికంను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. క్యాప్సికంలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా ఫైబర్ ఉంటుంది. కనుక దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు రోజూ క్యాప్సికంను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. ఇలా క్యాప్సికంతో అనేక లాభాలను పొందవచ్చు. ప్రస్తుతం చాలా మంది ఆరోగ్యంపై అంతగా శ్రద్ధ చూపించడం లేదు. సాయంత్రం అయిందంటే చాలు, అనారోగ్యకరమైన ఆహారాలనే తింటున్నారు. వేడి వేడి స్నాక్స్ అందుబాటులో ఉంటున్నాయి కనుక ఆరోగ్యకరమైన ఆహారాల జోలికి వెళ్లడం లేదు. అయితే చిరుతిళ్లను ఎప్పుడో ఒకసారి తింటే ఫర్వాలేదు. కానీ రోజూ తింటే మాత్రం అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆరోగ్యకరమైన ఆహారాలను రోజూ తినాలని వారు సూచిస్తున్నారు. అలాంటి వాటిల్లో క్యాప్సికం కూడా ఒకటని చెప్పవచ్చు. ఇది పలు రకాల రంగుల్లో లభిస్తుంది. కానీ మనం ఎక్కువగా ఆకుపచ్చ రంగులో ఉండే క్యాప్సికంనే వంటల్లో వాడుతాం. అయితే ఇందులో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. క్యాప్సికంను పెనంపై కాస్త నెయ్యి లేదా బటర్‌తో వేయించి రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు.

**రోగ నిరోధక శక్తికి..**

క్యాప్సికంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి సైతం త్వరగా కోలుకుంటారు. క్యాప్సికంలో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది చర్మాన్ని సంరక్షిస్తుంది. చర్మం కాంతివంతంగా మారేలా చేస్తుంది. దీంతో ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు పోతాయి. ముఖానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. క్యాప్సికంను తినడం వల్ల గాయాలు, పుండ్లు సైతం త్వరగా నయమవుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి వల్ల మనం తినే ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్త హీనత తగ్గుతుంది, రక్తం వృద్ధి చెందుతుంది. క్యాప్సికంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌పై పోరాటం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.



# కింగ్‌డమ్‌పై రష్మిక ట్వీట్.. ముద్దు పేరుతో విజయ్ దేవరకొండ రిప్లై!

గతేడాది పుష్ప-2తో బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్న ముద్దుగుమ్మ రష్మిక మందన్నా. ఈ ఏడాది కూడా ఛావా మూవీతో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టేసింది. వరుస సినిమాలతో రష్మిక దూసుకెళ్తోంది. ఇటీవలే కుబేరా మూవీతో మరో హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. త్వరలోనే ఆమె నటించిన ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రం థియేటర్లలో సందడి చేయనుంది. ఆ తర్వాత లేడీ ఓరియంటెడ్ మూవీలో కనిపించనుంది. ఇక సినిమాల సంగతి పక్కనపెడితే శ్రీవల్లికి టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండతో ఉన్న రిలేషన్‌పై చాలాసార్లు వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా విజయ్‌తో జంటగా నటించిన డియర్ కామ్రేడ్ మూవీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీంతో మరోసారి ఈ జంట డేటింగ్ గురించి చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలోనే రష్మిక.. విజయ్ దేవరకొండ కింగ్‌డమ్ చిత్రాన్ని ఉద్దేశించి చేసిన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. కింగ్‌డమ్ ట్రైలర్‌ను విజయ్ దేవరకొండ పోస్ట్ చేయగా.. ఆ ట్వీట్‌కు రిప్లై ఇచ్చింది. ఈ నెల 31వ తేదీ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా.. ఆ రోజు విజయ్ దేవరకొండ ఫైర్ చూడాలని ఉందంటూ పోస్ట్ చేసింది. గౌతమ్ తిన్ననూరి, అనిరుధ్, విజయ్ దేవరకొండతో పాటు ముగ్గురు జీనియస్‌లు కలిసి సృష్టించిన చిత్రం కోసం ఎంతో ఆసక్తిగదా ఎదురు చూస్తున్నా అంటూ పోస్ట్ చేసింది. ఇది చూసిన విజయ్ దేవరకొండ సైతం రష్మికకు రిప్లై ఇచ్చాడు. రస్సీలు అంటూ లవ్ సింబల్‌తో పాటు ఎంజాయ్ ది కింగ్‌డమ్ అని ట్వీట్ చేశాడు. ఇది కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# సోషల్ మీడియాలో పనిలేనోళ్ళు ఎక్కువయ్యారు



సోషల్ మీడియాలో తరచుగా సెలబ్రిటీలపై ట్రోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ట్రోలింగ్‌లు, ప్రతికూల వ్యాఖ్యలపై నటీనటులు అప్పుడప్పుడు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తునే ఉన్నారు. తాజాగా ఈ విషయంలో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియాలో వచ్చే అనవసర విమర్శలపై రకుల్ తనదైన శైలిలో ఘాటుగా స్పందించింది. రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. "సోషల్ మీడియా ఇప్పుడు అందరికీ అందుబాటులోకి వచ్చింది. దురదృష్టవశాత్తూ, మన దేశంలో చాలా మందికి ఎలాంటి పనిలేదు. వారందరికీ ఉచిత డేటా ప్లాన్‌లు అందుబాటులో ఉన్నాయి. అందువల్ల, ఇతరుల జీవితాల గురించి కామెంట్స్ చేయడం తప్ప వారికి ఇంకేమీ పనిలేకుండా పోయింది" అని అన్నారు. కాగా రకుల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మరోవైపు రకుల్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో సెలబ్రిటీలు ఎదుర్కొంటున్న వేధింపులు, ట్రోలింగ్‌కు అద్దం పడుతున్నాయి. ఉచిత డేటా ప్లాన్‌ల లభ్యత, స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరగడం వల్ల ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాకు సులభంగా చేరువయ్యారని, అయితే దీనిని దుర్వినియోగం చేసే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని ఆమె పరోక్షంగా అభిప్రాయపడ్డారు.



## ఏంటి సడెన్‌గా పెద్ది షూటింగ్‌కి బ్రేక్ ఇచ్చారు.. కారణాలు ఏంటంటే!

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో, 'ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'పెద్ది'. 'గేమ్ ఛేంజర్' చిత్రంతో నిరాశ చెందిన అభిమానులు ఇప్పుడు ఈ కొత్త సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. 'రంగస్థలం' తరహాలో మాస్, రా లుక్‌లో చెర్రీ కనిపించడంతో పాటు ఫస్ట్ లుక్, గ్లింప్స్‌తో సినిమాపై క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. ముఖ్యంగా రామ్‌చరణ్ కొట్టిన క్రికెట్ షాట్ సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ రామ్‌చరణ్‌కు జోడిగా నటిస్తోంది. ఇది రామ్ చరణ్‌తో చేస్తున్న తొలి తెలుగు సినిమా కావడంతో , ఈ కాంబోపై మంచి హైప్ ఏర్పడింది. తెరవెనుక బుచ్చిబాబు జెట్ స్పీడ్‌తో పని చేస్తున్నారు. ఇప్పటి వరకు సినిమాకు సంబంధించి 50 శాతం పైగా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం హైదరాబాద్ శివారులో వేసిన భారీ సెట్‌లో యాక్షన్ సీన్ చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో చరణ్, జాన్వీ ఇద్దరూ పాల్గొంటున్నారు. షూటింగ్ బ్రేక్ సమయంలో, బుచ్చిబాబు%-%జాన్వీ కలిసి హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో 'హరిహర వీరమల్లు' సినిమా వీక్షించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే అనూహ్యంగా తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా షూటింగ్ తాత్కాలికంగా నిలిచిపోయింది. యాక్షన్ ఎపిసోడ్ పూర్తిగా ఔట్‌డోర్‌లో చేస్తుండడంతో వాతావరణం సహకరించకపోవడం వలన బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది. వర్షాలు తగ్గిన వెంటనే మళ్లీ షూటింగ్‌ను పునఃప్రారంభించనున్నట్లు సమాచారం. ఈ సినిమా ఉత్తరాంధ్ర విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతోంది. ఇందులో వచ్చే ట్రైన్ యాక్షన్ సీక్వెన్స్, భారతీయ సినిమాలో ఇప్పటివరకు చూడనంత విజువల్ ట్రీట్‌గా ఉంటుందని తెలుస్తోంది. 'రంగస్థలం' కంటే ఇది చాలా గొప్పగా ఉంటుందని రామ్‌చరణ్ స్వయంగా చెప్పడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఈ చిత్రాన్ని రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న విడుదల చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. తర్వాత సుకుమార్ దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నాడు. ఈ కాంబోలో వచ్చిన 'రంగస్థలం' ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే. ఇకపోతే, చరణ్ ప్రస్తుతం మరో రెండు మూడు ప్రాజెక్టుల కోసం కథలు వింటున్నట్లు సమాచారం. మొత్తానికి 'పెద్ది' సినిమాపై భారీ అంచనాలు అయితే ఉన్నాయి.

# 'కింగ్‌డమ్' సినిమాతో మీ మనసులో స్థానం సంపాదించుకుంటా



టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న కింగ్ డమ్ సినిమా రిలీజ్ కు రెడీ అవుతోంది. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా జులై 31న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. దీంతో సినిమా ప్రమోషన్లలో స్పీడ్ పెంచారు మేకర్స్ .ఇందులో భాగంగా శనివారం (జులై 26) తిరుపతి వేదికగా కింగ్ డమ్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించారు. హీరో విజయ్ దేవరకొండ హీరోయిన్ భాగ్యశ్రీతో పాటు చిత్ర బృందమంతా ఈ వేడుకలో సందడి చేసింది. ఈ సందర్భంగా ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో కథానాయిక భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ, "నేను చేసింది ఒక్క సినిమానే అయినా.. మీరు నా మీద చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు. దర్శకుడు గౌతమ్ గారు 'కింగ్‌డమ్' సినిమాని అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమాలో కీలక పాత్రలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. విజయ్ దేవరకొండ గారికి తన వర్క్ పట్ల ఎంతో డెడికేషన్ ఉంటుంది. ఈ సినిమా కోసం విజయ్ పడిన కష్టాన్ని త్వరలో ప్రేక్షకులు స్క్రీన్ పై చూడబోతున్నారు. అనిరుధ్ గారు అద్భుతమైన సంగీతం అందించారు. నాగవంశీ గారు ఒకే సమయంలో ఎన్నో సినిమాలు నిర్మిస్తున్నా.. ప్రతి సినిమాపై ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. జూలై 31న విడుదలవుతున్న 'కింగ్‌డమ్' మీ అందరికీ నచ్చుతుందని, మీ హృదయం లోపల నేను స్థానాన్ని సంపాదిస్తానని ఆశిస్తున్నాను." అన్నారు. కాగా ప్రమోషన్లలో భాగంగా కింగ్ డమ్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను సోమవారం (జూలై 28న) సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ యూసఫ్ గూడలోని పోలీస్ గ్రౌండ్ లో నిర్వహించనున్నారు. . సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. శ్రీకర స్టూడియోస్ ఈ సినిమాను సమర్పిస్తోంది. ఈ సినిమాలో మరో కీలక పాత్రలో సత్యదేవ్ నటించాడు. అనిరుధ్ అందించిన స్వరాలు ఇప్పటికే చార్ట్ బస్టర్ గా నిలిచాయి.



# 'మహావతార్ నరసింహ' థియేటర్స్ హౌస్‌ఫుల్?

మహావతార్ నరసింహ' యానిమేటెడ్ చిత్రం ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైంది. మహా విష్ణువు దశావతారాల ఆధారంగా 'మహావతార్' సినిమాటిక్ యూనివర్స్ (ఎమ్.సి.యు) పేరుతో తొలి చిత్రంగా జులై 25న విడులైంది. క్లీమ్ ప్రొడక్షన్స్, ప్రఖ్యాత హొంబలే ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాలను పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ యూనివర్స్‌లో భాగంగా వచ్చిన తొలి చిత్రం 'మహావతార్ నరసింహ' బాక్సాఫీస్ వద్ద మెప్పిస్తుంది. చాలాచోట్ల థియేటర్స్ కూడా హౌస్‌ఫుల్ అవుతున్నాయి. అయతే, హరిహర వీరమల్లు వల్ల పెద్దగా ఈ చిత్రానికి థియేటర్స్ దొరకలేదు. కానీ, మొదటిరోజునే మంచి టాక్ రావడంతో మెల్లిగా బాక్సాఫీస్ వద్ద జోరందుకుంటుంది. యానిమేటెడ్ రూపంలో తెరకెక్కిన భారతీయ చిత్రాలకు ఇంత పెద్ద మొత్తంలో కలెక్షన్స్ రావడం ఇదే మొదటిసారని సినిమా క్రిటిక్స్ చెబుతున్నారు. 'మహావతార్ నరసింహ' విడుదలైన మొదటిరోజు రూ. 1.75 కోట్ల నెట్ రాబట్టింది. రెండోరోజు రూ. 5.20 కోట్లు రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది. రెండురోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 7 కోట్ల నెట్ కలెక్షన్స్‌తో రికార్డ్ క్రియేట్ చేసింది. ఇదే కలెక్షన్స్ గ్రాస్ పరంగా చూస్తే రూ. 10 కోట్ల వరకు రాబట్టినట్లు తెలుస్తోంది. అయితే, నేడు ఆదివారం కావడంతో బుక్‌మైషోలో ఏకంగా 3 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడుపోయాయి. సినిమాకు మంచి టాక్ రావడంతో రోజురోజుకు టికెట్లు తెగడం పెరుగుతుందని చెప్పవచ్చు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న తరుణంలో దాన్ని సక్రమంగా ఉపయోగించుకుంటే ఫలితం ఎలా ఉంటుంది అన్న దానికి తాజా నిదర్శనం 'మహావతార్ నరసింహ'. నరసింహ స్వామి, భక్త ప్రహ్లాదుడు ఇతివృత్తాలతో ఇంతకుముందు చాలా చిత్రాలు వచ్చాయి. ప్రేక్షకులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి కూడా. అదే ఇతిహాసంతో యానిమేషన్ అనే సాంకేతిక పరిజ్ఞానాన్ని మాత్రమే నమ్ముకొని ఈ చిత్రాన్ని రూపొందించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.